


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 10-09-2020 | VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 314 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రారంభమైన 'కిసాన్ రైలు'



అనంతపురం : 'అనంత' రైతన్న ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న 'ఉద్యాన హబ్' కల సాకారమైంది.

జిల్లాలో పండిస్తున్న ఉద్యాన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో బుధవారం ఢిల్లీకి ప్రత్యేకంగా 'కిసాన్ రైలు' ప్రారంభమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ




మంత్రి నరేంద్రసింగ్ తోమర్, రైల్వేశాఖ సహాయ మంత్రి సురేష్ సి.అంగడి జూమ్ ద్వారా జెండా ఊపి రైలును ప్రారంభించారు. అనంతపురం రైల్వే స్టేషన్‌నుంచి ఈ రైలు బయలుదేరింది. మహారాష్ట్ర తర్వాత ఇది రెండో 'కిసాన్ రైలు' కావడం గమనార్హం. అక్టోబర్ నుంచి రైలును పూర్తిస్థాయిలో నడిపేలా చర్యలు చేపట్టనున్నారు.

## రాబోయే రోజుల్లో విఎంఆర్డీఎకు పూర్వ వైభవం

- రాష్ట్రంలో 12 పర్యాటక ప్రాంతాలలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులకు మౌలిక సదుపాయాలు
- రాష్ట్రానికి ఆదాయవనరుగా టూరిజం అభివృద్ధి
- ఏపీ టూరిజం ప్రపంచ పటంలో ఉండాలనేదే సియం జగన్ ఆకాంక్ష

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడి



విశాఖపట్నం : రాబోయే రోజుల్లో విఎంఆర్డీఎకు పూర్వ వైభవం తీసుకురానున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం విఎంఆర్డీఎ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ లో విఎంఆర్డీఎకు మూడు, నాలుగు దశాబ్దాల నుండి ఒక మంచి పేరు ఉందన్నారు. మూడు జిల్లాల్లో మంచి లేఅవుట్లు వేసి, ప్రభుత్వానికి ఆదాయం తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో విఎంఆర్డీఎ తరపున చేపట్టిన కార్యక్రమాలను పారదర్శకంగా, ఎలాంటి బంధుప్రీతి లేకుండా కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. విఎంఆర్డీఎ, పర్యాటక శాఖలలో పెండింగ్ లో ఉన్న ఎన్ఎడి పై వంతెన, వివిధ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

రేవు పోలవరం, యారాడ, తంతడి, పూడిమడక, తదితర బీచ్ ల్లో పర్యాటక ప్రాంతాలను గుర్తించి పిపిపి మోడ్ లో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఆర్కియాలజీకి సంబందించి తొట్లకొండ, బావికొండ, పావురాలకొండలకు బద్దిస్టులు వచ్చి ద్యానించుకొనే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదాయం పెంచే దిశలో

తరువాయి 2లో..

## విజయవాడకు మరో వరం ప్రకటించిన సీఎం

### మంత్రి బొత్స సత్యనారాయణ



విజయవాడ : మధురా నగర్ ఏరియా లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ట్రాఫిక్ సమస్యపై స్పందించారు. రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణంతో ట్రాఫిక్ కష్టాలు తీరబోతున్నాయి. రూ. 17 కోట్లు ప్రభుత్వ నిధులు,రూ.10 కోట్లు రైల్వే నిధులతో ఈ బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతుంది.

6 నెలల్లో ఈ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి

తరువాయి 2లో..

## ఈనెల 19 నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



చిత్తూరు: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలు సెప్టెంబరు 19 నుంచి 27వ తేదీ వరకు జరుగనున్నాయి. కోవిడ్-19 కారణంగా ఆలయంలో ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ప్రకటించింది. సెప్టెంబరు 18న అంకురార్పణ నిర్వహిస్తారు. వాహన సేవల సమయాల్లో మార్పులు చేశారు. ఉదయం 9 నుంచి 10 గంటలు, రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య వాహన సేవలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో రోజువారీ వివరాలు ఇలా వున్నాయి.

18-09-2020: అంకురార్పణం (సాయంత్రం)
19-09-2020: ధ్వజారోహణం (సాయంత్రం)
19-09-2020: పెద్దశేషవాహనం (రాత్రి)

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 10,418 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్రంలో రికార్డు స్థాయిలో కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. గడిచిన 24 గంటల్లో 71,692 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా వీరిలో 10,418 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 5,27,512కు చేరింది. కొత్తగా 74 మంది మరణించగా మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 4,634 చేరింది. మంగళవారం 9,842 మంది కరోనా నుంచి కోలుకోని డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ బుధవారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ఏపీలో 4,25,607 మంది కోలుకున్నారు. ప్రస్తుతం 97,271 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇప్పటి వరకు 43,08,762 కోవిడ్ టెస్టులు చేశారు. కరోనా

తరువాయి 2లో..

## 'రథాన్ని తగలబెట్టిన వారిని వదిలి పెట్టేది లేదు'

### మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



తాడేపల్లి : అంతర్వేది రథం కాల్చివేత చాలా బాధాకరమని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులు విచారణ జరుపుతున్నారని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ.. రథం కాల్చివేత జరిగిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డీజీపీని ఆదేశించారని వెల్లడించారు. 95 లక్షల రూపాయలతో కొత్త రథాన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కులాలను మతాలను రెచ్చగొడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రథాన్ని తగలబెట్టిన వారిని వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ముసుగులో కొంత మంది విద్రోహులు చర్చ్‌పై రాళ్లు రువ్వారని మంత్రి వెల్లంపల్లి అన్నారు. చర్చ్, మసీదు, గుళ్లపై దాడులు చేసే వారిని క్షమించమని హెచ్చరించారు. ఇంకా విచారణ జరుగుతుండగానే ఈ విషయంపై కొంత మంది రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పుష్కరాల సందర్భంగా 40 దేవాలయాలను చంద్రబాబు కూల్చివేశారని, ఈ కూల్చివేతలో బీజేపీ జనసేనకు భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు కూల్చివేసిన దేవాలయాలను నిర్మించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. దాడులు చేసే సంస్కృతి చంద్రబాబుదని, హైదరాబాద్‌లో కూర్చొని జూమ్‌లో చంద్రబాబు సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. 'సోము వీర్రాజును హౌస్ అరెస్ట్ చేయలేదు. అంతర్వేది ఆలయ ఈవోని సస్పెండ్ చేశాము. అంతర్వేది సంఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షింస్తాం. హిందూ దేవాలయాల్లో ఇతర మతస్తులను మా ప్రభుత్వం వచ్చాక తొలగించామం. మతాలు మధ్య చిచ్చు పెట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. చంద్రబాబు దెయ్యం మాదిరిగా వ్యవహరిస్తున్నారు. శ్రీశైలం దేవస్థానంలో జరిగిన అవకతవకలుపై 30 మంది అధికారులను తొలగించాము. పనికిమాలిన ఎంపీ రఘురామ కృష్ణమరాజు.. సోము వీర్రాజు మాటలను ఖండిస్తున్నాము. సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మొద్దు. పవన్ కల్యాణ్ లాగా ఓట్లు కోసం రాజకీయాలు

తరువాయి 2లో..

## ఈపీఎఫ్ వడ్డీ.. తొలుత 8.15 శాతమే!

దిల్లీ: వేతన జీవుల ఈపీఎఫ్ ఖాతాల్లో 2019-20 సంవత్సరానికి 8.5 శాతం వడ్డీ జమ చేసేందుకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) నిర్ణయించింది. అయితే, తొలుత 8.15 శాతం చెల్లించి, మిగిలిన 0.35 శాతం డిసెంబర్‌లో చెల్లించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బుధవారం జరిగిన ట్రస్టీల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మొత్తం 6 కోట్ల చందాదారుల ఖాతాల్లో ఈ మొత్తం జమ చేయనున్నారు.

నిధుల కొరతను అధిగమించేందుకు స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలన్న నిర్ణయాన్ని ఈ సమావేశంలో ఉపసంహరించుకున్నారు. కొవిడ్-19 కారణంగా మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే వడ్డీ జమ ఆలస్యం అంశాన్ని కొందరు ట్రస్టీలు ఈ సమావేశంలో లేవనెత్తారు. కాగా, 2019-2020 ఆర్థిక సంవత్సరానికి భవిష్య నిధి మొత్తాలపై 8.5 శాతం వడ్డీ ఇవ్వాలని మార్చిలో జరిగిన ట్రస్టీల సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. 0.35 శాతం వడ్డీని జమ చేసే అంశంపై డిసెంబర్‌లో మరోసారి బోర్డు సమావేశం కానుంది.



# విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు



శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా కలెక్టర్ జె నివాస్ పంపిణీ చేశారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ సరఫరా చేసిన ల్యాప్ టాప్ లను ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. లాప్ టాప్ లు పొందిన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శారద డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం బిఎస్సి చదువుతున్న తాటిపూడి పూజ, శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం బిఎ విద్యనభ్యసిస్తున్న కర్రీ పవన్ కళ్యాణ్, అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఎంఎల్ఐఎస్సి చదువుతున్న సింగుపురం దుర్గాప్రసాద్, పైడి తేజ, ఎం.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కాగితపు వినోద్ నాయుడు, ఎం.కాం చదువుతున్న పట్టా శంకర్రావు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ ఇంగ్లీష్ చదువుతున్న కొడంగి మజ్జయ్య, ఎం.ఏ తెలుగు అభ్యసిస్తున్న రెడ్డి దేవేంద్రుడు, పి.హెచ్.డి చేస్తున్న గిరడ సుజాత, ఎమ్.ఏ చదువుతున్న బిల్లుకొల హిమగిరి., పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో పీహెచ్డీ చేస్తున్న మునకాల ధనలక్ష్మి., సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ చదువుతున్న డిల్లేశ్వరరావు, బిడ్డిక గంగారావు., శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ చదువుతున్న తమ్మినేని రాజ్యలక్ష్మి, ఎల్లా జయరాజు, రెల్లా శారద, ఎం.కామ్ చదువుతున్న కొంచాడ నారాయణ రావు., రాజాం స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బిఎ చదువుతున్న కొవ్వాడ స్వప్న, శివాని డిగ్రీ కాలేజీ లో బీ కాం చదువుతున్న నజన రామారావు, విశాఖపట్నం క్రిష్ణ కాలేజ్ లో బీఎస్సి చదువుతున్న గాలి నూక రెడ్డి, పాలకొండ డా.డి.ఎల్.నాయుడు డిగ్రీ కళాశాలలో బి.కాం చదువుతున్న ఆకెన్న ఢిల్లీశ్వరి, విశాఖపట్నం బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఎం.బి.ఏ చదువుతున్న పిల్లా దుర్గాప్రసాద్ ఉన్నారు. ప్రభుత్వం అన్ని విధాల సహకరించుటకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మంచి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. విభిన్న ప్రతిభావంతులు ఎంతో ప్రతిభ కలవారిని ఆయన అన్నారు. తమ ప్రతిభను వివిధ రంగాల్లో చూపించి జిల్లాకు గర్వకారణం గా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జీవన్ బాబు కార్యక్రమం గూర్చి వివరిస్తూ ప్రభుత్వం దాదాపు రూ.7.50 లక్షల ఖర్చుతో లాప్ టాప్ లు సమకూర్చిందని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులు కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి తదితరులు పాల్గొన్నారు



## ఫేస్ షీల్డ్ వాడండి... కరోనాను ఆపండి...



శ్రీకాకుళం : పేస్ షీల్డ్ వాడండి. కరోనాను ఆపండి అని జిల్లా కలెక్టర్ జె నివాస్ పిలుపు నిచ్చారు. పివీఎస్ రామ్‌మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫేషి షీల్డ్ ల పంపిణీ కార్యక్రమం ఆదివారం పేటలో బుధవారం జరిగింది. జిల్లా కలెక్టర్ జె నివాస్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాస్కులతో పాటు ఫేషి షీల్డ్ ల వినియోగం తో 80 శాతం మేర కరోనా భారీన పడే అవకాశం లేదని అన్నారు.

స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో స్లమ్ ప్రాంతాల్లో 25 వేల ఫేషి షీల్డ్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. కరోనా నివారణకు జిల్లాలో అనేక చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా తాజాగా ఫేషి షీల్డ్ ల పంపిణీ చేపట్టామన్నారు. పివీఎస్ రామ్ మోహన్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా.పివీఎస్ రామ్ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో 8 వేల ఫేస్ షీల్డ్ లు పంపిణీ కి చర్యలు చేపట్టా మన్నారు. జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకారాన్ని అందించి కరోనాకు పార ద్రోలాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ పి.నల్లనయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మారావు, రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన రావు, తహసీల్దార్ వై.యస్. ప్రసాద్, వైద్యులు డా.రవి, రెడ్ క్రాస్ సభ్యులు పి.శ్రీకాంత్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రామెడికల్ కళాశాలకు పావెల్ దేహదానం



విశాఖపట్నం : సిపిఎం సీనియర్ సభ్యులు , ప్రముఖ ఆర్టిస్టు వానపల్లి అప్పలరాజు (పావెల్) (70) మంగళవారం రాత్రి కేజిహెచ్‌లో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మరణించారు. ఈయన మరణానంతరం తన దేహాన్ని ఆంధ్రామెడికల్ కాలేజీకి దానం చేయాలని ఆమోదిస్తూ జ్యోతి బసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా 2014 లోనే ఏఎంసికి విల్ సమర్పించడమైనది. అదేవిధంగా నేడు ఆంధ్రామెడికల్ కాలేజీ అనాటమీ డిపార్ట్మెంట్ విభాగాధిపతి శ్రీమతి రాధిక, ఇతర డాక్టర్ల సమక్షంలో పావెల్ కుటుంబ సభ్యులు భార్య వి.ఉమా, కుమార్తెలు క్రాంతి, అల్లుళ్లు, సిపిఎం నాయకులు కె.లోకనాథం, బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి. కుమార్, టిడిపి నాయకులు వానపల్లి రవికుమార్, దేహదాన సంస్థ సహాయ కార్యదర్శి వి.వి.శ్రీనివాసరావుల నేతృత్వంలో పావెల్ దేహాన్ని అప్పగించడమైనది. విశాఖపట్నంలోని మర్రిపాలెం ఉడా లేఅవుట్, ఆధిత్యా ఎన్క్లేవ్‌లో నివాసం ఉంటున్న పావెల్ అనారోగ్యంతో ఈ నెల 3న కేజిహెచ్‌లో చికిత్సనిమిత్తం జాయిన్ అయ్యారు. గత రాత్రి 8.30 గంటలకు మృతి చెందారు.విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న కామ్రేడ్ జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా ఏ.ఎం.సి.కి పరిశోధన నిమిత్తం ఇప్పటికే 17 దేహాలను దానం చేయడమైనది.

మనిషి మరణానంతరం పార్థివదేహం ఎంతో మంది వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడాలనే కృత నిశ్చయంతో పావెలు కుటుంబం అంగీకరించడం ఎంతో మంచి కార్యమన్నారు. సిపిఎం కార్య కర్తలు కేజిహెచ్ మార్చురీకి చేరుకుని అక్కడ నుండి ఏవిఎన్ కాలేజీ వద్ద గల అనాటమీ డిపార్డుమెంట్ వరకు అంతిమయాత్ర నిర్వహిం చడమైనది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓసి సంఘం మహిళా అధ్యక్షురాలిగా మేకల విజయలక్ష్మి



విజయవాడ : ఓసి సంగం లోని మహిళా విభాగానికి విజయవాడ తూర్పు నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలిగా కృష్ణలంకకి చెందిన మేకల విజయలక్ష్మిని మరియు బుల్లెమ్మని నియోజకవర్గ మహిళా కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మేకల విజయలక్ష్మి గారి నివాసంలో ఏర్పాటు చేసిన ఓసి సంగం సమావేశంలో మహిళా విబాగాన్ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాళ్లు విజయలక్ష్మి బుల్లెమ్మలు మాట్లాడుతూ ప్రతికులంలో పేదలు ఉన్నారని వారందరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని తెలిపారు. అగ్రకులాల్లోని తెల్లకార్డు కలిగిన ప్రతి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నా మీద విశ్వాసంతో మాకు ఓసి సంగం మహిళా నాయకులుగా ఎంపిక చేసిన ఓసి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసి సంగం నాయకులు షేక్ లక్ష్మి, అనిల్, సునీత, నల్లగుట్ల రాధ, గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 12 నుండి వ్యక్తిత్వ వికాశంపై ఉచిత ఆన్‌లైన్ తరగతులు

విజయనగరం : డైరక్టర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారు వ్యక్తిత్వ వికాశంపై ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు వారానికి ఒక రోజు చొప్పున 2020, సెప్టెంబరు, 12 నుండి నిర్వహించబడునని తెలిపియున్నారు. 15-35 మధ్య వయస్సుగల విద్యార్థులు మరియు యువత http://tiny.cc/personality development లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును. శనివారము ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు జరిగే ఆన్‌లైన్ తరగతిలో యండమూరి వీరేంద్రనాథ్ వారు రీసోర్స్ పర్సన్ గా పాల్గొంటారన్నారు. వివరాలకు 7396219578 ని సంప్రదించవలెను.

## క్రిష్ణా జిల్లా అధ్యక్షుడుగా ఆదెర్ల వెంకటరెడ్డి



విజయవాడ : ఓసి సంగం లోని అనుబంధ విభాగం అయిన యువజన విభాగానికి క్రిష్ణా జిల్లా యువజన శాఖ అధ్యక్షుడుగా నందిగామ మండలం, చెరువుకొమ్మపాలెం గ్రామానికి చెందిన అందెర్ల వెంకటరెడ్డిని ఎంపిక చేయటం జరిగిందని వెంకట రెడ్డి విజయవాడ లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నియామకం ఓసి సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బారెడ్డి గారు ఈమెయిల్ ద్వారా పంపినారని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ఓ.సి సంగం నాయకులు గౌతమ్ రెడ్డి, షేక్ లక్ష్మి, విద్యార్థి నాయకుడు అనిల్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక కాబడిన యువజన శాఖ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం నిర్వహించే ప్రతి ఉద్యోగ నియామకాలలో ఓ.సి అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. నా మీద విశ్వాసంతో నన్ను నియమించిన రాష్ట్ర నాయకులు కందనూరు వెంకట సుబ్బారెడ్డి కి రుణపడి ఉంటానని పత్రికాములకంగా తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## రాబోయే రోజుల్లో విఎంఆర్డీఎకు పూర్వ వైభవం

చర్యలు తీసుకుంటామన్నారు. టూరు ఆపరేటర్లు, ట్రావెల్స్ అండ్ టూరు ఆపరేటర్లు టూరిజంనకు సంబంధించిన కార్యక్రమాలు చేయాలంటే తప్పనిసరిగా పర్యాటక శాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకొని లైసెన్సు పొందాలని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రపంచ పటంలో ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 12 స్థలాల్లో అంతర్జాతీయ స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సమావేశంలో విఎంఆర్డీఎ కమీషనర్ కోటీశ్వరరావు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్, వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణశ్రీనివాస్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

## 'రథాన్ని తగలబెట్టిన వారిని వదిలి పెట్టేది లేదు'

చేయడం మాకు తెలియదు. ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ తన పిల్లలు క్రిస్టిన్ అన్నారు. ఎన్నికలు తరువాత హిందువులు అంటున్నారు. అందుకే పవన్ కల్యాణ్ రెండు చోట్ల ఓడించారు. గత ప్రభుత్వం హయాంలో అంతర్వేది దేవాలయ భూముల అన్యాక్రాంతం చేయాలని చంద్రబాబు చూశారు. టీటీడీ నిధులు ఎక్కడ దారి మళ్లించారో సోము వీర్రాజు సమాదానం చెప్పాలి. చంద్రబాబు షూటింగ్ కోసం 29 మందిని చంపేశారు. పుష్కరాల పేరుతో వందల కోట్లు దోచేశారు. చంద్రబాబు పాపాల్లో బీజేపీ జనసేనకు భాగస్వామ్యం లేదా.' అని మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అన్ని మతాలు, కులాలు ముఖ్యమంత్రికి సమానమేనని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 'జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంకు మతాలతో సంబంధం లేదు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు ఒక విధంగా మాట్లాడుతున్నారు. 40 దేవాలయాలను కూల్చివేసిన చంద్రబాబు ఎందుకు నిజానిర్ధారణ కమిటీ వేయలేదు. ప్రభుత్వంకు కులాలు మతాలు అంటగట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులపై కొంత మంది దాడి చేయాలని చూడడం దుర్మార్గం.' అని పేర్కొన్నారు.

## సెప్టెంబరు 19 నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

20-09-2020: చిన్నశేషవాహనం (ఉదయం), హంస వాహనం (రాత్రి)
21-09-2020: సింహ వాహనం(ఉదయం), ముత్యపుపందిరి వాహనం (రాత్రి)
22-09-2020: కల్పవృక్ష వాహనం(ఉదయం), సర్వభూపాల వాహన (రాత్రి)
23-09-2020: మోహినీ అవతారం (ఉదయం), గరుడ సేవ (రాత్రి)
24-09-2020: హనుమంత వాహనం (ఉదయం), స్వర్ణరథం (సాయంత్రం), గజవాహనం (రాత్రి)
25-09-2020: సూర్యప్రభ వాహనం(ఉదయం), చంద్రప్రభ వాహనం(రాత్రి)
26-09-2020: శ్రీవారి రథోత్సవం (ఉదయం), అశ్వవాహనం (రాత్రి)
27-09-2020: చక్రస్నానం (ఉదయం), ధ్వజావరోహణం (రాత్రి)

## విజయవాడకు మరో వరం ప్రకటించిన సీఎం

కాబోతోంది. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆలోచన. 30 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం తలపెట్టారు. టీడీపీ నాయకులు దీనికి అడ్డుపడి స్టే తెచ్చినా ఏదో ఒక టైంలో తీర్పు వస్తుంది. ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం. శాసన రాజధాని ఇక్కడ నుంచి తీసేస్తాం అని కొడాలి నాని అనలేదు. మానవత్వం తో రైతులు ఆలోచించాలని కొడాలి నాని ఉద్దేశం తప్ప , అందులో మరో ఉద్దేశం లేదు' అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, 'విజయవాడ అభివృద్ధి పట్ల సీఎం కట్టుబడి ఉన్నారు. త్వరలోనే ఈ రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి అవుతుంది. గత ప్రభుత్వంలో లాగా జగన్ మోహన్ రెడ్డి మాటలు చెప్పే ముఖ్యమంత్రి కాదు. కచ్చితంగా రాబోయే రోజుల్లో విజయవాడ అభివృద్ధి మరింతగా జరుగుతుంది' అని అన్నారు.

## ఏపీలో కొత్తగా 10,418 కరోనా కేసులు

కారణంగా నిన్న కడపలో 9, నెల్లూరులో 7, ప్రకాశంలో 7, విశాఖపట్నంలో 7, అనంతపూరంలో 6, చిత్తూరులో 6, గుంటూరులో 6, పశ్చిమగోదావరిలో 6, శ్రీకాకుళంలో 5, కర్నూలులో 5, కృష్ణాలో 5 విజయనగంలో 3, తూర్పు గోదావరిలో 2 చొప్పున మరణించారు. (80 శాతం దాటిన రికవరీ)

## సామాజిక భవనాన్ని ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : జివిఎంసి భీమిలి జోన్ ఒకటవ వార్డ్ తగరపువలస హరిజన సంత పేటలో ముప్పయి లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ పథ కం ద్వారా అందిస్తున్న పోష కాహర కిట్లను గర్భవతులకు బాలింతలకు అందజేశారు. జివియంసి పరిధిలో భీమిలి నియోజక వర్గ సచివాలయం వాలంటీర్ ల మార్గదర్శిని పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు.

అనంతరం వార్డ్ వాలంటీర్ సచివాలయం సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాల నీ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ సి.హెచ్.గోవిందరావు, నాయకులు రాము నాయుడు, పద్మావతి,శిల్లా సరళ రాణి, జీరు వెంకట రెడ్డి, ఎస్ కరుణాకరరెడ్డి, భాస్కర్ రెడ్డి, డింగి హరికిరణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### గీతం వైద్య కళాశాలతో

# కృష్ణ ఐవిఎఫ్ అవగాహనా ఒప్పందం



విశాఖపట్నం : సంతానోత్పత్తి లో ఎదురౌతున్న సమస్యలపై (ఇన్‌ఫెర్టిలిటీ)అధ్యయనం చేసేందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రముఖ వైద్యాలయం కృష్ణా ఐవిఎఫ్ తో బుధవారం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్ ర్) ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు సమక్షంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, కృష్ణా ఐవిఎఫ్ క్లీనిక్ వ్యవస్థాపక డైరక్టర్ డాక్టర్ జి.ఎ.రామరాజు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.వి.రావు మాట్లా ఇన్ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపధ్యంలో దీనిపై లోతైన అవగాహన గల కృష్ణ ఐవిఎఫ్ తో సంయుక్త అధ్యయనాలు జరపడంతో పాటు, పిజి వైద్య విద్యార్థులకు ప్రత్యేకంగా పలు కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కృష్ణా ఐవిఎఫ్ క్లీనిక్ వ్యవస్థాపక డైరక్టర్ డాక్టర్ జి.ఎ.రామరాజు మాట్లాడుతూ దేశంలో అరుదైన చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. గీతం లో పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. జిమ్ సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ మాట్లాడుత్తు ఇన్ఫెర్టిలిటీ సమస్యలపై దేశంలో చాలా తక్కవ మంది అధ్యయనం చేస్తున్నారని , వైద్య విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి, గీతం తో సంయుక్త అధ్యయనాలకు కృష్ణ ఐవిఎఫ్ క్లీనిక్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిమ్ సర్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కె.దుర్గా ప్రసాద్, గైనకాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్వేది రథం దగ్ధం దారుణం

### దోషులను శిక్షించాలి : ఐ.ఎం.అహమ్మద్



అక్కయ్యపాలెం : తూర్పుగోదావరి జిలా లో అంతర్వేది లక్మి నర్శింహస్వామి ఆలయం ప్రాంగణం లో ఉన్న పవిత్ర రథాన్ని తగలబెట్టడం సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని సీనియర్ న్యాయవాది ,వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ డిమాండ్ చేశారు.అంత్రర్వేది లో రథం దగ్ధం జరిగిన సంఘటన చాలా బాధాకరం మని అన్నారు.అదే వవిదంగా గతంలో 2017 లో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లోని లాల చెరువు ప్రాంతంలో ఉన్న ముస్లిం మసీదు ముత గురువు (ఇమామ్) మజీద్ లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి దారుణంగా హత్య చేసి పవిత్ర మత గ్రంధాలను కూడా తగలబెట్టిన సంఘటన పై కూడా సీబీఐ విచారణకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేస్తే బాగుంటుందని ఐ ఎం.అహమ్మద్ అన్నారు. అలాగే గతంలో ఒరిస్సా రాష్ట్రంలో 2003 లో గ్రహమ స్పెయిన్ అనే క్రీస్తవ మతగురువు వల్ల మతసామరశ్యంపై మచ్చపడే విధంగా కొంతమంది మత పిచ్చితో మత చాందస వాదుల తో రాజకీయ లబ్ధి కోసం గాని లేదా మానసిక రుగ్మతతో ఇటువంటి పనులు చేస్తున్నారా? అనే కోణంలో దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

అలానే రాష్ట్రంలో అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలపై భద్రత కల్పించాలని, ప్రతినెలకోసారి పర్యవేక్షణ జరగాలని,ఎవరి మత ప్రార్థనా మందిరాలవద్ద వారి, వారి మతస్తులకే షాపులు కేటాయింపులు జరగాలన్నారు.

దేవాలయాల ఆస్తు లను, వక్ఫ్ ఆస్తులను అక్రమ దారుల నుండి కాపాడాలని , మత సామరస్యం భంగం కలిగించే వారు ఎంతటి వారినైనా శిక్షించాలని ఐ ఎం అహమ్మద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్‌రెడ్డికి

# అవర్ నైబర్ హుడ్ హీరో పురస్కారం

ఆంధ్రాయూనివర్శిటీ : విశ్వ విద్యాలయంలో కరోనా నియంత్రణకు పకడ్భందీ చర్యలు తీసుకుంటున్న వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డికి అవర్‌నైబర్ హుడ్ హీరో పురస్కారాన్ని హెడ్‌డిఎఫ్‌సీ బ్యాంకు ఉన్నతాధికారులు వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సందీప్ పట్నాయక్, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు పప్పు, బ్యాంకు అధికారులు అవినాష్‌బాబు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్నపాలెం లో కారు,ఆటోను ఢీకొన్న లారీ

### యువకుడికి తీవ్రగాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న కారు



ప్రమాదంలో తీవ్రగాయాలైన యువకుడు బంధం చిరంజీవి

చోడవరం : మండలంలోని వెంకన్న పాలెం జంక్షన్ పోలీస్ చెక్ పోస్ట్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు, ఆటోను లారీ ఢీ కొనడంతో గంధవరం గ్రామానికి చెందిన యువకుడు బంధం చిరంజీవి కి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం ఉదయం పది గంటల ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో ఆటో లో కూర్చున్న చిరంజీవి కాలు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 కు, పోలీసులకు సమాచారం అందించడంతో ఏ ఎస్ ఐ పడాల్ సిబ్బందితో కలిసి వెంటనే చేరుకొని క్షతగాత్రు నీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో విశాఖకు చెందిన హెూమియోపతి డాక్టర్ కారు ముందు భాగం దెబ్బతింది. చోడవరం ఎస్ ఐ విభూషణ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## ఈనెల 23న డిసిఎంఎస్ ప్రధమ మహాజన సభ

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డిసిఎంఎస్) 64వ ప్రధమ మహాజన సభ కార్యక్రమాన్ని ఈ నెల 23న నిర్వహించ నున్నట్లు ఆ సంస్థ బిజినెస్ మేనేజర్ యన్.విఠల్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. సెప్టెంబరు 23 మధ్యాహ్నం 03.30 గం.లకు డిసిఎంఎస్ ప్రధాన కార్యాలయం అయిన అరసవల్లిలో 64వ ప్రధమ మహాజన సభ కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



విశాఖపట్నం : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వుంటూ, సమాజ శ్రేయస్సుకై నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టు ల సేవలు మరువలేనివని విశాఖ పట్నం వాసవి క్లబ్ అద్యక్షుడు వి సూర్య ప్రకాష్ కొనియాడారు. వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు దివంగత కే సి గుప్తా జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా విశాఖ పట్నం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కూడా ఈ వారం రోజుల వేడుకలు జరుపుతున్నారు. గత అయిదు రోజులు గా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆరవ రోజు అయిన ఆదివారం నగరంలో జర్నలిజం విభాగం లో ఉత్తమ సేవలు అందిస్తున్న అయిదుగురు జర్నలిస్టు లను స్థానిక హెూటల్ లో సన్మానించారు. ఏసీటీ టీవీ రిపోర్టర్ శ్రీనివాసరావు,ప్రజాశక్తి దినపత్రిక రిపోర్టర్ పిజె నాయుడు, హెచ్ ఎం టీవీ చానల్ రిపోర్టర్ బంగారు చిట్టీ లతో పాటు ఏసీటీ టీవీ, హెచ్ ఎం టీవీ లలో పని చేస్తున్న వీడియో జర్నలిస్టు లు సూర్య, శేఖర్ లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా జరుపు కుంటామన్నారు. అయితే కరోనా వ్యాప్తి నివారణ నేపథ్యంలో నిరాడంబరంగా జరుసుకుంటున్నట్లు తెలిపారు.

జర్నలిస్టులను సన్మానించాడం ఆనందం గా వుందన్నారు. సెలబ్రేషన్స్ ముగింపు రోజు సోమవారం వాసవి క్లబ్ శ్రేయస్సు కోరుకునే పలువురు శ్రేయోభిలాషులు ను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డి.సోమేశ్వరరావు, కోశాదికారి ఎన్.కె.ప్రతాప్ పాల్గొన్నారు.



**మన మహా విశాఖనగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వున్న జోన్-4 జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలంకి గ్రేడ్-1 కమిషనర్ గా నియమితులైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రేటర్ విశాఖ 50వ వార్డ్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వావిలాపల్లి ప్రసాద్, ఈ కార్యక్రమంలో పైడి ప్రతాప్, పైడి కృష్ణరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.**

# ఆర్టిస్ట్ పావెల్ మృతి బాధాకరం

### చిత్రకారుల ఘన నివాళి



విశాఖసిటీ : ప్రముఖ తైల వర్ణ చిత్రకారులు వానపల్లి అప్పలరాజు (70) ఆలియాస్ ఆరిస్టు పావెల్ మరణం దురదృష్టకరమని పలువురు కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యంతో కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి కన్నుమూసిన పావెల్ పార్థవ దేహాన్ని విశాఖ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కేజీహెచ్ మార్చురీ వద్దకు చేరుకొని కన్నీరు పెట్టారు. పలువురు చిత్రకారులు మాట్లాడుతూ వందలాది మందిని గొప్ప చిత్రకారులుగా తీర్చిదిద్దిన మహెూన్నత వ్యక్తి పావెల్ పార్థవ దేహాన్ని ఆంధ్ర వైద్య కళాశాలకు దానం చేయడం వల్ల మరణించి కూడా ఉపయోగ పడుతున్నారని అభివర్ణించారు. పావెల్ కాలం నుంచి జాలువారిన అనేక చిత్రాలు దేశ విదేశాలలో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉదయ్ ఫైన్ ఆర్ట్స్ ఎర్రాజి, పలువురు చిత్రకారులు చెన్నా తిరుమలరావు, సురేష్ బాబు, పాపా ఆర్ట్స్ రాజారావు, నాగేశ్వరరావు గంటా, బాల,ఈశ్వర్, సన్నీ, ఆర్ట్ ఇండియా శ్రీనివాస్ తదితరులు పాల్గొని పావెల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## జోన్ -4 కమిషనర్ కి అభినందనలు తెలిపిన రెయ్యి వెంకటరమణ



కంచరపాలెం : జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ విదులు నిర్వ హిస్తున్న పొందూరు సింహాచలం కి ఇటివలే గ్రేడ్-1 కమిషనర్‌గా పదోన్నతి లబించడంతో వైసీపీ 51 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు జ్ఞానపురం జీవీఎంసీ జోన్ -4 కార్యలయంలో బుధవారం జోనల్ కమిషనర్ సింహా చలాన్ని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలతో అబి నందనలు తెలిపారు. ఈసందర్భంగా రెయ్యి వెంకటరమణ మాట్లడుతూ కరోనా సమయంలో వార్డులో చురుగ్గా పర్యటిస్తూ అన్ని విభాగాల వారిని సమన్వయపరుస్తూ వ్యాధి నివారణకు ఆయన తీసుకున్న చర్యలు అబినంద నీయమని అన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు పైడి శ్రీను, భాను, భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు వార్డు పర్యటన



భీమునిపట్నం : జీవి ఏంసి భీమిలీ జోన్ మూడవ వార్డు. తోట వీధి ప్రాంతాన్ని వైసిపి నాయుకరాలు మైలపల్లి భారతి షణ్ముఖ రావు పర్యటించారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, వలలు అల్లుకోవడానికి షెడ్డు, మంచినీటి సౌకర్యం, రిటర్నింగ్ వాల్, మొదలగు సమస్యలను తెలుసుకొని వెంటనే. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి, తొందర్లోనే ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై సిపి నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు, చెల్లూరి గౌరి నాయుడు, అల్లిపిల్లి కోదండ, కిషోర్, రమణ బాబు మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భారత్‌కు మరో రక్షాకవచం

భారత రక్షణ పరిశోధన సంస్థ (డీఆర్‌డీవో) మరో ఘన విజయాన్ని సాధించింది. ధ్వనిని తలదన్ని క్షిపణుల వేగాన్ని ఆరురెట్లు ఎక్కువ చేసే స్క్రామ్‌జెట్ ఇంజిన్‌ను విజయవంతంగా పరీక్షించింది. హైపర్ సానిక్ టెక్నాలజీ రంగంలో 15 ఏండ్లుగా చేస్తున్న కృషికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. పూర్తిగా దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశలో ముందడుగు వేసినట్లయ్యింది. ఇప్పటిదాకా ఈ టెక్నాలజీ రష్యా, అమెరికా, చైనా దేశాల దగ్గరే ఉండటంతో రక్షణ రంగంలో ఆధునిక టెక్నాలజీ వినియోగంలో ఆ దేశాలు ముందంజలో ఉన్నాయి. నేడు భారత్ కూడా ఆ దేశాల సరసన సగర్వంగా నిలువటం హర్షణీయం.

హైపర్‌సానిక్ టెక్నాలజీ క్లబ్‌లో చేరికకు భారత్ గత పదిహేనేండ్లుగా నిర్విరామంగా కృషిచేస్తున్నది. ఇజ్రాయెల్, రష్యా సాయంతో 2004లోనే హైపర్‌సానిక్ టెస్ట్ డెమాన్‌స్ట్రేషన్ వెహికిల్ (హెచ్‌ఎస్‌టీడీవీ)కి రూపకల్పన చేశారు. మొదటి దశలో భాగంగా బెంగళూరులోని నేషనల్ ఏరోస్పేస్ లాబోరేటరీలో విండ్ టన్నెల్ ప్రయోగం నిర్వహించారు. హైదరాబాద్‌లోని మిసైల్ కాంప్లెక్స్‌లో 400 కోట్లతో హైపర్‌సానిక్ టన్నెల్‌ను ప్రారంభిస్తున్నట్లు అప్పుడే ప్రకటించారు. మన రక్షణ రంగ నిపుణులు, శాస్త్రవేత్తల కృషి ఫలితంగా ఒడిశా బాలాసోర్‌లోని ఏపీజే అబ్దుల్ కలాం టెస్టింగ్ రేంజ్ (వీలర్ దీవి) నుంచి విజయవంతంగా పరీక్షించి చారిత్రక విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం క్షిపణుల్లో వాడుతున్న రామ్‌జెట్ సాంకేతికతకు బదులుగా స్క్రామ్‌జెట్ పరిజ్ఞానం అందుబాటులోకి రావటం విశేషం. రామ్‌జెట్ ఇంజిన్‌తో మ్యాక్-3 వేగం మాత్రమే సాధ్యం. స్క్రామ్‌జెట్ సాంకేతికత కారణంగా మ్యాక్-6 సాధించటం విప్లవాత్మకం.

హైపర్ సానిక్ టెక్నాలజీతో అనేక ప్రయోజనాలున్నాయి. సెకనుకు రెండు కిలోమీటర్ల వేగంతో స్క్రామ్‌జెట్ రెప్పపాటులో సుదూర లక్ష్యాలకు చేరుతుంది. శత్రుదేశ రక్షణ వ్యవస్థలకు చిక్కకుండా క్షిపణులను మోసుకెళ్లి అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంది. రాకెట్లు ప్రయాణించేందుకు ప్రత్యేకంగా ఆక్సిజన్‌ను మోసుకెళ్లాల్సిన అవసరం లేదు. రాకెట్లలో వాడే టర్బొజెట్ల అవసరం ఉండదు కాబట్టి వీటి తయారీ కూడా సులువు. ఇకముందు అంతరిక్ష పరిశోధనలు, కమ్యూనికేషన్ శాటిలైట్ ప్రయోగాలు కూడా సులభం కానుండటంతో బహుళ ప్రయోజనాలు నెరవేరుతాయి. దేశాల మధ్య ఆధిపత్య పోరు తీవ్రమవుతున్న వేళ అత్యాధునిక రక్షణ రంగ సాంకేతికతలకు ప్రాధాన్యం ఏర్పడింది. పొరుగుదేశాలతో భారత్ సరిహద్దు సమస్యలు తీవ్రమవటమే కాదు, ఉద్రిక్తతలు నెలకొంటున్న సందర్భంలో హెచ్‌ఎస్‌టీడీవీ స్క్రామ్‌జెట్ పరీక్ష సఫలం కావటం కొండంత బలాన్నీ, ఆత్మైస్థైర్యాన్ని పెంచింది. దీనికి హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డీఆర్‌డీవో వేదిక కావటం రాష్ట్రానికీ, దేశానికీ గర్వకారణం.

## జగన్‌కు రఘురామకృష్ణరాజు లేఖ

దిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పార్టీల ఎంపీలతో వర్చువల్ సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజు కోరారు. ఈ మేరకు సీఎంకు ఆయన బుధవారం లేఖ రాశారు. సెప్టెంబర్ 14 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున సమావేశం ఏర్పాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన అంశాలు, కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన వాటిపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు ముఖ్యమంత్రులు ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు గుర్తు చేశారు. ఈ ఆనవాయితీని కొనసాగించాలని సీఎంను కోరారు.

## నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేట్




ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి-2021కి నామినేట్ అయ్యారు. ఇజ్రాయిల్, యూఏఈ మధ్య ఒప్పందం కుదిర్చినందుకు నార్వే పార్లమెంట్ సభ్యుడు క్రిస్టియన్ ట్రైబిడ్రే జెడ్డే ఆయన పేరును నామినేట్ చేశారు. ఇరు దేశాల మధ్య సామరస్యం నెలకొనేలా కృషిచేశారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు సమస్యలను ట్రంప్ పరిష్కరించారంటూ ప్రశంసించారు.

మధ్య ప్రాచ్యం నుంచి భారీ సంఖ్యలో అమెరికా దళాలను ట్రంప్ ఉపసంహరించుకొనేలా చేశారన్నారు. అయితే, ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలంటూ ఆయనకు మద్దతుగా ట్రైబిడ్రే జెడ్డే మాట్లాడటం ఇదే తొలి సారి కాదు. 2018లోనూ ఆయన పేరును నామినేట్ చేశారు. అయితే, నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న వేళ ఈ విశిష్ట పురస్కారానికి ట్రంప్ పేరును నామినేట్ చేయడం గమనార్హం. 2009లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నోబెల్ శాంతి బహుమతి పొందిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ దౌత్య సంబంధాల బలోపేతానికి, ప్రజల మధ్య సహకారానికి అసాధారణ కృషికి గాను ఆయనకు ఈ విశిష్ట పురస్కారం దక్కింది.

## మళ్లీ నంబర్‌వన్ ర్యాంకు దక్కించుకున్న ఆస్ట్రేలియా




దుబాయ్: ఇంగ్లాండ్‌తో ఆఖరిదైన మూడో టీ20లో ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో గెలుపొంది. ఆతిథ్య ఇంగ్లాండ్ నిర్దేశించిన 146 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 19.3 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఫలితంగా ఇంగ్లాండ్ చేతిలో వైట్‌వాష్ నుంచి తప్పించుకున్నది. చివరి టీ20లో గెలుపొందిన ఆసీస్(275 రేటింగ్ పాయింట్లు) తాజాగా ఐసీసీ ప్రకటించిన మెన్స్ టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకున్నది. ఇంగ్లాండ్ 271 పాయింట్లతో రెండో ర్యాంకులో ఉన్నది. రెండు జట్ల మధ్య కేవలం నాలుగు పాయింట్లు మాత్రమే వ్యత్యాసం ఉన్నది. ఇక మూడో స్థానంలో భారత్ ఉండగా నాలుగు, ఐదు స్థానాల్లో పాకిస్థాన్, సౌతాఫ్రికా ఉన్నాయి.

## నటి శ్రావణి ఆత్మహత్య కేసులో కీలక మలుపు



హైదరాబాద్ : బుల్లితెర నటి శ్రావణి ఆత్మహత్య కేసు కీలక మలుపు తిరిగింది. నటి ఆత్మహత్యతో తనకెలాంటి సంబంధం లేదని ఆమె స్నేహితుడు దేవరాజు రెడ్డి వెల్లడించారు. కుటుంబసభ్యులతో పాటు సాయి అనే వ్యక్తి వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఓ వీడియో సందేశంలో దేవరాజు రెడ్డి వెల్లడించారు. శ్రావణిని హింసించి కొట్టడంతో అవమానం, బాధను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. సెప్టెంబర్ 7న తాను, శ్రావణి కలిసి డిన్నర్‌కి వెళ్లామని.. అక్కడికి సాయి అనే వ్యక్తి వచ్చి శ్రావణి పై చేయి చేసుకున్నాడని దేవరాజు చెప్పారు. శ్రావణికి సాయి అనే వ్యక్తి గత 5 సంవత్సరాల నుండి పరిచయం ఉందన్నారు. తాను సంవత్సరం క్రితమే శ్రావణికి పరిచయం అయ్యానని ఆయన వివరించారు.

"మా నాన్న, అమ్మ చాలా దారుణంగా కొట్టారు. మా తమ్ముడు నన్ను హింసించాడు. సాయి అనే వ్యక్తి రోడ్డుపై జుట్టు పట్టుకుని దారుణంగా కొట్టాడు. వీళ్ల మొహాలు జీవితంలో చూడదలుచు కోలేదు. నా చావుకు కారణం సాయి అనే వ్యక్తి" అంటూ చివరిగా శ్రావణి తనతో చెప్పిందని దేవరాజురెడ్డి ఆ వీడియోలో పేర్కొన్నారు. శ్రావణిని బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లు ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైంది తప్పుడు కేసు అని.. ఈ విషయాన్ని శ్రావణి స్వయంగా ఒప్పుకొందన్నారు. కుటుంబసభ్యులే ఒత్తిడి చేసి ఆ కేసు పెట్టించారని దేవరాజురెడ్డి ఆరోపించారు. శ్రావణి తనను ఇష్టపడిందని.. అందుకే తనకు ఇన్ని సమస్యలు వచ్చాయన్నారు.

## రెండు పిహెచ్‌సిలలో 53 మందికి టెస్టులు

- దేవరాపల్లిలో ముగ్గురు వేచలంలో ఒకరికి పాజిటివ్ కేసులు





దేవరాపల్లి : మండలంలోని వేచలం, దేవరాపల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో బుధవారం 53 మందికి కరోనా టెస్టులు నిర్వహించినట్లు వైద్యాధికారులు బి. హారిక, ఎస్. లలితా తెలిపారు. తాజాగా దేవరాపల్లిలో ముగ్గురికి, వేచలం పి హెచ్ సి లో అదే గ్రామానికి చెందిన ఒకరికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు. దేవరాపల్లి పి హెచ్ సి లో 14 మందికి వి ఎల్ ఎం ఎస్, 16 మందికి రాపిడ్ టెస్టులు నిర్వహించారు. వేచలంలో 17 వి ఎల్ ఎం ఎస్, 6 రాపిడ్ టెస్టులు నిర్వహించారు. ఈ టెస్టు ఫలితాలు తరువాత తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రెండో వైద్యాధికారులు రాజేష్ కుమార్, గోవిందరెడ్డి ఉన్నారు.

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

... కవిత రచన
సి. ప్రతాప్

## బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ కోరాడ అప్పారావుకు నివాళులు

భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ నాలుగవ వార్డ్ జె.వి.అగ్రహారం లో నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ కోరాడ అప్పారావు కి నివాళులు అర్పిస్తూ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు దక్షిణా మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ఓబిసి అధ్యక్షులు కోరాడ విశేష సేవలందించారనీ, అప్పారావు సేవలు గుర్తించి గత సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులుగా పార్టీ టిక్కెట్టు ఇవ్వడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీకి మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అనంతరం నిడిగట్టు గ్రామంలో సద్గురు సేవా ఆశ్రమంలో సుమారు 50 మంది వృద్ధులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో జీవీఎంసీ నాలుగో వార్డుకో-ఆర్డినేటర్లు కోరాడ శంకర్రావు, కోడూరు సంజీవ రావు, 3వార్డ్ అధ్యక్షుడు లయన్.డాక్టర్. సత్తరవు వాయునందనరావు, పార్టీ నాయకులు 4 వ వార్డు బీజేపీ - జనసేన ఉమ్మడి అభ్యర్థి ధోని నాగరాజు, కె. పరిమళ, ఆనందపురం మండల అధ్యక్షులు ప్రసాద్ రావు పట్నాయక్, సీనియర్ నాయకులు పి.జయకృష్ణ , జీవీఎంసీ 2 వార్డు ఉమ్మడి అభ్యర్థి గనివాడ పార్వతి, జీవీఎంసీ 1 వార్డు కన్వీనర్ డి. లీలావతి, సీనియర్ నాయకులు పంపాన శ్రీధర్, రాజ్ పురోహిత్ కుమార్, కె.రాజారావు, పళ్ళ భరత్ కుమార్, పి.రాజేంద్ర ప్రసాద్, భీమునిపట్నం నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి



భీమునిపట్నం : లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన తగరపువలస దగ్గర సంగివలస హైవే పై జరిగింది. పోలీసులు కథనం ప్రకారం పద్మనాభం మండలం, పాండ్రంగి పంచాయతీ, సామయ్యవలస గ్రామానికి చెందిన ఎన్.బంగారు నాయుడు( 28 ) సంగివలస మూడుగుళ్ళు ఆలయం సమీపంలో సర్వీస్ రోడ్డు పల్సర్ బైక్ పై వెల్తూ సామయ్యవలస రోడ్డు కు టర్న్ అవుతున్నాడు. కాగా అదేసమయంలో విజయనగరం నుంచి విశాఖ వెలుతున్న లారీ బైక్ ను వెనుకనుంచి బలంగా ఢీకొంది. దాంతో బంగారు నాయుడు కు తీవ్రగాయాలయ్యాయి. దాంతో క్షతగాత్రుడిని విశాఖ కెజిహెచ్ కు తరలించారు. కాగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.


**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రితమవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి



చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

## ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ
# కార్పొరేషన్ చైర్మన్‌గా నరవ పైడిరాజు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా విశాఖపట్నం జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘానికి గత పది సంవత్సరాలుగా ఎంతో అనుభవంతో ప్రధాన కార్యదర్శి మరియు విశాఖ అర్బన్ నగర అధ్యక్షుని హోదాలో పనిచేస్తున్నా నరవ పైడిరాజు కి ఇవ్వటం వల్ల దేవాలయాలు మరియు షాపుల వృత్తిదారులు కళాకారులు అన్ని వర్గాలు నాయిబ్రాహ్మణులు సంతోషిస్తున్నారు నాయి బ్రాహ్మణుల స్థితిగతులపై ఆర్థిక పరిస్థితులపై ఎంతో అనుభవం ఉన్న రాజకీయ పార్టీలకు అతీతంగా పైడిరాజు కి చైర్మన్ ఇస్తే సరైన నాయకుడు అని ఎల్లవేళల నాయి బ్రాహ్మణ అండగా ఉంటారని అనుకుంటున్నారు.

## రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ
# కంటి ఆపరేషన్ కు రూ.40,000/- లు నిధులు విరాళం






క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు కెప్టెన్ ఆర్ ఎస్ కాళీ ప్రసాద్, కార్యదర్శి ఆర్టిఎన్ విఠల్ ప్రసాద్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి రోటేరియన్ రాంబాబు, రోటేరియన్ బగ్గం

విశాఖపట్నం : విశాఖపట్నం మహారాణిపేటలో మంగళవారం నాడు రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ఒక సాధారణ మత్స్యకారుడు యెల్లాజీ యొక్క కంటి ఆపరేషన్ కు రూ 40,000/- నిధులు సమకూర్చారు. అతను సాధారణ గ్లో కోమాతో బాధపడుతున్నాడు మరియు జీవనోపాధి పొందలేకపోయాడు. ఈ తరుణంలో రోటరీ శ్రీనివాసరావుతో పాటు సభ్యులను సంప్రదిం చారు. అధ్యక్షుడు కెప్టెన్ కాశీ ప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ఛారిటీ గేమ్ నిర్వహించడం ద్వారా ఈ నిధులు సేకరించారని, ఈ ప్రయోజనం కోసం ఉదారంగా విరాళం ఇచ్చిన రోటరీ సభ్యులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలి



అచ్యుతాపురం : దోమలు నివారణకు చర్యలు తీసుకొని ప్రజలు వ్యాధుల బారిన పడకుండ చూడాలని శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు నూకారాజు అన్నారు. పూడిమడక గ్రామంలో దోమలు నివారణకు, వీధిలైట్లు వేయాలని శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. పారిశుధ్యం లోపించడం, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండటంతో దోమలు వృద్ధిచెంది విషజ్వరాలు ప్రభ లే ప్రమాదముందన్నారు. మురుగునీటి కాలువుల పై బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .అలాగే వీధిలైట్లు లేక రాత్రి పూట ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు . పూడిమడకలో సమస్యలపై వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గనగళ్ల పైడమ్మ, యజ్జల ఎర్రయ్య, మేరుగు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి మూడవవార్డు లో
# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారం అందజేత



భీమునిపట్నం : వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా బుదవారం జీవీఎంసీ మూడవవ వార్డు లోని గొల్లలపాలెం, క్రిష్ణ కాలనీ, రెల్లి వీధి, అప్పికొండ వీధి, గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, మైలపల్లి భారతి షణ్ముఖ రావు పౌష్టికాహారాన్ని అంద జేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా సమయంలో కూడా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, గర్భిణీలకు ,బాలింతలకు, పౌష్టికాహారాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ మహ త్తర మయినటువంటి పథకాన్ని ప్రారంభించారని, ఆయన మహిళా పక్షపాతి అనడానికి ఇలాంటి పథకాలు ఎన్నో నిదర్శనమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ, వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి రెండవ వార్డులో
# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారాన్ని అందజేత



భీమునిపట్నం : జీవీఎంసీ. భీమిలి జోన్ రెండ వార్డు లో వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ పథకం కార్యక్రమంలో బాగంగా బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు గుండాసి మధు నాయుడు ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందించిన శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి బుదవారం రాయపాలెం, మామిడిపాలెం, డేక్కతి పాలెం, రాజలింగం పేట గ్రామాలకు చెందిన అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, 2వ వార్డు వైసిపి. నాయకురాలు సరళ రాణి అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది అక్షరాల 1863 కోట్ల రూపాయల ను వెచ్చించడం జరిగిందని. అలానే అంగన్వాడీ కేంద్రాలకు అభివృద్ధి, బలోపేతం చేసేందుకు ప్రీ స్కూల్స్ గా మార్చి పిల్లలకు ఉచితంగా ఇంగ్లీష్ విద్యను అందించడమే ధ్యేయంగా మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జీరు కైలాష్ రెడ్డి, వార్డు అధ్యక్షులు పీతల వెంకటప్పారవు, శీరపు శ్రీరాములు, చిల్ల సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జీరు ప్రమీల తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదవారికి సహాయపడేందుకే ట్రస్ట్ స్థాపించాను

## కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : కుటుంబంలో ఉన్న మగవారిని కోల్పోయి ఆర్థికముగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి కేఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు ఆర్థిక సహాయం చేసి ఆపన్నహస్త మందించారు. చిత్తూరు జిల్లా దామల్ చెరువు గ్రామానికి చెందిన ఒక కుటుంబం పూట గడవని పరిస్తితుల్లో ఉందని, దారుణమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొన్న నాగరాజు వారిని సంప్రదించి తగిన ఆర్థిక సహాయమందించారు.భగవంతుని కృపతో ఎంతోమందికి సహాయ మందించానని, పేద వారికి సహాయ పడేందుకే ట్రస్ట్ స్థాపించా నన్నారు. అవకాశమున్న ప్రతిఒక్కరు పేదవారికి సహాయపడాలని నాగరాజు కోరారు.

# హిందూ దేవాలయాలు సంస్కృతి కాపాడాలంటూ ఈఓ కి వినతి పత్రం




సింహాచలం : హిందూ దేవాలయాల పై గత కొన్నిరోజులుగా జరుగుతున్న దాడులు మొన్న అంతర్వేది రథం తగలబడటం వరుస సంఘట నలు నేపథ్యంలో హిందూ దేవాలయాల పరి రక్షణ సమితి ఆధ్వర్యంలో మరియు జనసేనా ఆధ్వర్యంలో సింహాచలం తొలి పావంచ వద్ద హిందూ దేవాలయాల సంస్కృతి కాపాడాలంటూ హిందూ వ్యతిరేక ద్రోహులను శిక్షించాలని పెద్ద యెత్తున నినాదాలు చేశారు అనం తరం సింహాచలం దేవస్థానం ఈ ఓ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్ర్యమంలో హిందూ దేవాలయాల పరి రక్షణ సమితి సభ్యులు జనాసేన నాయకులు పంచకర్ల సందీప్ ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు చట్టబద్ధత ...

ఒక్కసారి పట్టుబడి న 8 ఏళ్ల వరకు జైలు శిక్ష.... - గడించిన మూడు నెలల్లో 139 కేసులు నమోదు
- 143 మందిని అరెస్ట్ రిమాండ్కు తరలింపు - 304 లీటర్ల మద్యం బాటిళ్లు, 7.5 లీటర్ల సారాయి, 31 వాహనాలను వారి వద్ద స్వాధీనం
- అక్రమముగా తరలిస్తున్న 93 టన్నుల ఇసుక, 7 కేసులు, 13 మంది అరెస్ట్, 11 వాహనాలు సీజ్ - సబ్ ఎస్ఐ జానకి కావ్య





కంచరపాలెం : మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను మరింత కఠినతరం చేసింది. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేస్తే కఠిన చట్టాలు అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు పదే పదే మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే ఎనిమిదేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టాలను సవరించడం జరిగిందని సెబ్ సర్కిల్ -4ఏస్ జానకి కావ్య అన్నారు .ఈ మేరకు మాధవధార మురళీనగర్ సర్కిల్ 4 కార్యాలయంలో బుధవారం ఉదయం నిర్వహించిన విలేకరల సమావేశం ఆమే మట్లాడారు. గత మూడు నెలల వ్యవధిలో సర్కిల్ పరిధిలో స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ అజిత వేజెండ్ల, ఆస్టెండ్ కమిషనర్ ఎం భాస్కర్ రావు, అసిస్టెంట్ సూపరెండెంట్ కృష్ణకుమారి ఆదేశాల మేరకు కోవిడ్ -19 కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో సైతం తమ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించారన్నారు .

ఈనేపథ్యంలో అక్రమంగా మద్యం ఇతర ప్రాంతాల నుండి తరలిస్తున్న మద్యం విక్రయిస్తున్న వారిపై 139 కేసులు నమోదు చేసి ,143 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదేవిధంగా వారి వద్ద నుండి 304 లీటర్ల మద్యం బాటిళ్లు, 7.5 లీటర్ల సారాయి, 31 వాహనాలను వారి వద్ద స్వాధీనం చేసుకుని రిమాండు కు తరలించామన్నారు. అదేవిధంగా ఇసుక పాలసీ విధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పాలసీ రావడంలో ఇసుక రవాణా అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామన్నారు. గత మూడు నెలల్లో అక్రమంగా తరలిస్తున్న 93 టన్నుల ఇసుక ను గుర్తించి 7 కేసులు నమోదు చేసి 13 మంది ని అదుపులోకి తీసుకొని 11 వాహనాలు సీజ్ చేశామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్సైజ్ చట్టంలోనూ సవరణలు చేశారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరోకు చట్టబద్ధత కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

పోలీస్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ అమలు చేస్తూనే ఎక్సైజ్ చట్టంలో పలు సవరణలు చేశారన్నారు.

తాజాగా సవరించిన ఎక్సైజ్ చట్టం 34 (ఏ) ప్రకారం ఒకే వ్యక్తి ఒక్క సారి అయినా ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే ఐదు నుంచి ఎనిమిదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.

సాధారణ కేసుల విషయంలోనూ 8 ఏళ్ళ కు తగ్గకుండా శిక్షలు పడే విధంగా చట్టాన్ని పటిష్టం చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్థానంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రవాణా కాకుండా, ఏపీలో సారా రూపంలో కల్తీ మద్యం మద్యం అక్రమ ఇసుక రవాణా , తయారు కాకుండా నిరోధించేందుకు ఎస్ఈబీ స్వతంత్ర వ్యవస్థగా పనిచేస్తుంది. మద్య నియంత్రణకు వేగంగా అడుగులు వేస్తూ దశల వారీ మద్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది అని, ఇప్పుడు పోలీసులు, సెబ్ అధికారులు కలిసి అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపు తున్నారు. ఎస్ఈబీకి చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం హర్షణీయమన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డి.గణేశ్వర రావు, ఎం బి షరీఫ్ ఎన్ భుజంగ రావు , డి రవి తేజ ఎల్ ఆనందబాబు టీ శంకర్ బాబు ఎస్ ధనలక్ష్మి ఎం ఉషా, ఎం.రామలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యధావిధిగా శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం

పెద్దాపురం : శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం ఉదయం 6:00 గంటలకు నుండి మధ్యాహ్నం 12.30 వరకు మరల 1.30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శ్రీ మరిడమ్మ అమ్మవారి దర్శనం యధావిధిగా జరుగును. కావున భక్తులు కరోనా వ్యాప్తి నివారణ లో భాగంగా, సామజిక దూరం పాటిస్తూ, ప్రతి ఒకరు మాస్క్ ధరించి, శానిటైజర్లు ఉపయోగించి అమ్మవారి దర్శనం చేసుకోవలెను అదే విధంగా10 సం॥లలోపు చిన్న పిల్లలు మరియు 65సం॥లు వయసు దాటినా పెద్ద వారికీ అమ్మవారి దర్శనం ఉండదు. అమ్మవారి తీర్థప్రసాదం భక్తులకు ఇవ్వబడదు. గరా&భలయం మరియు అంత్రాలయ దర్శనం, శఠారి ఇచ్చుట ఉండదు. కావున భక్తులు గమనించగలరు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

లంకెలపాలెం : తాగు నీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని లంకెలపాలెం శివారు శ్రీరామ్ నగర్ కాలనీ, గంగిరెడ్ల కాలనీ, గొల్లపేట గ్రామాల మహిళలు బుధవారం స్థానిక వార్డు సచివాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. 79 వార్డు జనసేన కార్పొరేట్ అభ్యర్థి కింతాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో మహిళలంతా కాలీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కింతాడ ఈశ్వరరావు మాట్లాడుతూ శివారు గ్రామాలకు కొళాయి నీరు సరఫరా లేకపోవడంతో గత కొన్ని నెలలుగా వాటర్ ట్యాంక్ ల పైనే అదార పడే వారన్నారు. నెల రోజులుగా జీవీఎంసీ అధికారులు వాటర్ ట్యాంకులను కూడా పంపకపోవడంతో తాగు నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యపై అనేక సార్లు జీవీఎంసీ గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని మండి పడ్డారు. మధ్యలో నిలిచిపోయిన పైప్ లైన్ పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందించారు. సమస్య పరిష్కారం కానీ పక్షంలో గాజువాక జీవీఎంసీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి సూరిబాబు. ధనకొండ అమ్మోరు. అనపర్తి గణేష్, బొంబ శెట్టి సాంబశివరావు తల కొండ రమేష్, జై కుమార్, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు ఉట్టి ఉత్సవం

భీమునిపట్నం : వైష్ణవ శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా భీమిలి తగరపువలస రో డ్ లో ఉన్న ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ రోజు అనగా గురువారం సాయంత్రం 5.30 గం.కు వైష్ణవ శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఉట్టి ఉత్సవం, జరుగునని ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. స్వామి వారికి ద్వాదశ అర్చన, మరియు 22 రకాలతో ప్రసాద నివేదన, స్వామి వారికి విశేష అలంకరణ తులసి వనంలో లో కృష్ణ భగవానుడికి విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్య క్రమం లో పాల్గొన్న భక్తులకు మాస్క్ లు అందజేస్తామని తెలిపారు.

## తిక్కవానిపాలెంబీచ్ వద్ద పరవాడ పోలీసులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు




పరవాడ : పరవాడ మండలము తిక్కవానిపాలెం బీచ్ లో సముద్ర తీరం చాలా ప్రమాదకరమైనది. ఇటీవలే సముద్రంలో మునిగిచనిపోయిన సంగతి అందరికీ తెలిసిందే. ఈబీచ్ సమీపంలో పరవాడ పోలీసులు హెచ్చరికబోర్డు ఏర్పాటు చేశారు. ఈ హెచ్చరిక బోర్డులో తిక్కవానిపాలెం సముద్రతీరం చాలా ప్రమాద కరమైనది అని అక్కడస్నానాలు చేయడం చాలా ప్రమాద కరమైనది అని ఈసముద్ర తీరంలో ఈత నిషేధించబడింది అని హెచ్చరిక బోర్డులో కలదు.




**స్థానిక 29 వ వార్డు, పెంటవిధి లో వున్న అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సీఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ పోషణ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు చేతులమీదుగా పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉరికిటి నారాయణ రావు మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, బాలింతలు వైసిపి నాయకులు కండిపల్లి సతీష్ కుమార్,చోల్లంగి శేఖర్, పల్లా రాదలక్ష్మి, మరియు మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.**

## ప్రతి కార్మికునికి లాకౌట్ కాలానికి ఏడున్నర లక్షలు చెల్లించాలి

### మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్



భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం కార్మికులను మోసం చేయకుండా ప్రతి కార్మికులకు లాకౌట్ కాలానికి ఏడున్నర లక్షల రూపాయలు చెల్లించాల నీ రాష్ట్ర ప్రభుత్వం చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం కలిపి కార్మికులను మోసం చేయొద్దని కొన్ని కార్మిక సంఘాలు కూడా కార్మిక దృక్పథంతో ఆలోచించాలని ప్రతి కార్మికుడికి లాకౌట్ కాలానికి ఏడున్నర లక్షల రూపాయలు చెల్లించాలని మెకానికల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. చిట్టివలస జూట్ మిల్ వెంటనే తెరిపించాలని కాటారం కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని కార్మికులను మోసం చేస్తే కార్మికులు ఊరుకోరని అందుకు తగ్గ ఫలితం అనుభవిస్తారని కార్మికులకు నష్టం జరిగితే సిఐటియు కచ్చితంగా ఆందోళన చేస్తుందని, చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం అక్రమ లాకౌట్ చేసి 12 వ సంవత్సరంలో అడుగు పెట్టినప్పటికీ ఏ ప్రభుత్వం కూడా కార్మికులకు న్యాయం చేయలేద నీ కనీసం ఈ ప్రభుత్వమైనా న్యాయం చేస్తుందని అనుకున్నాం కానీ ఈ ప్రభుత్వం కూడా యజమానితో చేతులు కలిపి కార్మికులకు అన్యాయం చేస్తోంద నీ దీనికి ఉదాహరణ బదిలీ పర్మినెంట్ కార్మికులకు ఇరవై ఏడు వేల ఐదు వందలు నష్ట పరిహారం అనడం అప్రెంటిస్ కి పదివేలు చేతిలో పెట్టి మోసం చేయాలని చూస్తున్నారని ఇది ప్రతి అప్రెంటిస్ బదిలీ పర్మనెంట్ కార్మికులు ఖండించాలని చట్ట ప్రకారం ప్రతి కార్మికుడికి ఏడున్నర లక్షలు చెల్లించాలని చిట్టివలస జూట్ మిల్ అని వెంటనే తెరిపించాలని కార్మికులు గ్రాట్యుటీ ఇతర బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ఈ ప్రాంతంలో ఆరు వేల మందికి ఉపాధి వెంటనే కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎన్ మూర్తి రవ్వ నర్సింగ రావు, ఎస్ అప్పలనాయుడు లు పాల్గొన్నారు.

## అప్పన్న బంగారం బిస్కెట్లు అమ్మకం పేరిట జరిగిన మోసం కేసులో పురోగతి



సింహాచలం : అప్పన్న బంగారం బిస్కెట్లు అమ్మకం పేరిట జరిగిన మోసం కేసులో పురోగతి సాధించిన పోలీసులు ఈ సందర్భంగా క్రైమ్ డీ సీ పీ సురేష్ బాబు విలేఖరల సమా వేశంలో వివరాలు వెల్లడించారు బంగారం అమ్మకం పేరుతో 38 లక్షలు మోసానికి పాలపడ్డరని ఈ కేసులో ముగ్గురిని అరెస్ట్ చేశామని హైమావతి, వాసు, తేజ అనే నిందితులను అదుపులోనికి తీసుకున్నామని అన్నారు. ఈ సంఘటనలో ఇద్దరు దేవస్థాన సిబ్బంది పాత్ర ఉన్నట్టు గుర్తించామని ఈ కేసులో శ్రావణి అనే బాధిత మహిళ ఫిర్యాదు ఇవ్వగా, దర్యాప్తు చేశామని గోపాలపట్నం లో నిందితులు ఈ మోసం చేయడానికి ఒక రసీదును గ్రాఫిక్లో డిజైన్ చేశారు. స్టాంప్ ను ద్వారక నగర్లో తయారు చేయించారని, రెండు లక్షలు నగదును రికవరీ చేశామని ఈ వ్యవహారంలో సూళ్లూరుపేటలో కూడా ఒక కేస్ నమోదు చేశారని తెలిపారు.

## గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాల వ్రాత పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్ల, హాలు సూపరింటెండెంట్‌లకు శిక్షణా కార్యక్రమం






పెద్దాపురం : గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాల వ్రాత పరీక్షల నిర్వహణపై ఎంపిక చేసిన ప్రభుత్వ ఇన్విజిలేటర్లు, హాలు సూపరింటెండెంట్ లకు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పెద్దాపురం మండల పరిధిలో పరీక్షల నిర్వహణ అధికారులకు స్థానిక ఎంపిడిఓ ఏ.రమణారెడ్డి ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనీలు యండమూరి శ్రీనివాస్, పిజె కెనడి ద్వారా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమణారెడ్డి మాట్లాడుతూ ఈ నెల నుండి జరుగు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగాలకు నిర్వహించే పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల కనుగుణంగా ఇన్విజిలేటర్లు, హాలు సూపరింటెండెంట్ లు పరీక్షల నిర్వహణ చేపట్టా లన్నారు. ఈ శిక్షణ తరగతులను వినియోగించుకుని సందేహాలు నివృత్తి చేసుకుని పరీక్షలు పగడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరి, 100 మంది ఎంపికైన పరీక్ష నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి అవంతి శ్రీనివాస్ కలిసిన అరకు నియోజకవర్గ శాసనసభ్యులు ఫాల్గుణ



అరకులోయ : అరకు పర్యటకంగా అభివృద్ధి పరిచి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చి పెట్టే విధంగా తీర్చిదిద్దే ప్రణాళిక రాష్ట్రంలో టూరిజం హబ్ గా అరకు ను మరింత శోభయమానంగా తయారు చేయుటకు కృషి.టూరిజం అభివృద్ధికి ఐటీడీఏ స్థాయిలో పూర్తిస్థాయి సమీక్ష మంత్రి గారి అధ్యక్షతలో నిర్వహించే అంశం పై చర్చ పర్యటకంగా అభివృద్ధి పరచడమే కాకుండా తద్వారా గిరిజన యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధంగా ఉపాధి కల్పించేవిధంగా ప్రోత్సాహం. మరుగునపడిన చారిత్రక,పర్యాటక ప్రదేశాలు గుర్తించి అభివృద్ధి పరిచే అవకాశాలు పరిశీలన.భవిష్యత్ లో పర్యాటక ప్రదేశాలు సందర్శించే పర్యాటకులకు కోవిడ్ సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై చర్చ.పై అంశాల పై మంత్రి వర్యులు, శాసనసభ్యులు గారు సుదీర్ఘంగా ర్చించారు.అరకు గిరిజన ప్రాంతాన్ని! పర్యాటకంగా అభివృద్ధి! పరచడానికి కృషి చేస్తానని తెలియ జేశారు. మంత్రి తో భేటీలో శాసన సభ్యులుతో, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్, ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగం మత్స్యలింగం పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు - అల్లాడుతున్న ప్రజలు



దేవరాపల్లి : గత వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. పగటి పూట ఎండలతో పాటు రాత్రి పూట కూడా వడగాల్పులు వేడి తగ్గుముఖం పెట్టకపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత కొద్దీ రోజులుగా ఎండలు దంచి కొట్టాయి. ఎండలు తీవ్రంగా ఉండడంతో వర్షాధార భూములో వేసిన వరి నాట్లు నీరు లేక బీటలు వారి ఉన్నాయి. దీనితో ఆయా ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మధ్యాహ్నం మండల కేంద్రంలో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

## ఆప్కో చేనేత వస్త్రాలకు బంపర్ ఆఫర్

శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆప్కో ఎంపిక చేసిన చేనేత వస్త్రాలకు 1o2 బంపర్ ఆఫర్, 1o1 మెగా ఆఫర్ మరియు అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30% ప్రత్యేక తగ్గింపు ఇస్తుందని, ఈ సదావకాశమును చేనేత వస్త్ర ప్రియులు మరియు వినియోగదారులు సద్వినియోగము చేసుకోవలసిందిగా ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్, శ్రీకాకుళం జిల్లా, బి.ఉమా శంకర్ తెలియజేశారు. ప్రతి చేనేత వస్త్ర కొనుగోలు చేనేత కార్మికుని ఉపాధి అవకాశములు మెరుగుపరచడానికి దోహదపడతాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రకముల చేనేత ఉత్పత్తులు అనగా ధర్మవరం, మాధవరం, వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి, మంగళగిరి, బెడ్ షీట్స్, లుంగీలు, టవల్స్, మొదలైన చేనేత వస్త్రాలు అన్ని ఆప్కో విక్రయశాలలలో లబించునని, విరివిగా వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమను ప్రోత్సహించవలసిందిగా కోరారు.

## రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ

కొయ్యూరు : ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం కొయ్యూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా మండల కేంద్రంలో కొయ్యూరు నుండి రేవళ్ల మీదుగా బండమవిల్ల వరకు పిఆర్‌జెఈ నిధుల నుండి ఐదు కోట్ల 93 లక్షల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అలాగే కొయ్యూరు నుండి మంపకు పిఆర్‌జీ ఈ నిధుల నుండి రెండు కోట్ల93లక్షలతో బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 25లక్షల రూపాయలతో కూడిన ప్రహరీ గోడ నిర్మాణంకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ అధికారి తో మాట్లాడుతూ రైతు భరోసాలో అర్హత ఉంది రానివారు ఎవరైనా ఉన్నారా అడిగి తెలుసుకున్నారు. ఐదెకరాల లోపు ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపజేస్తూ ఉందని తెలిపారు. అనంతరం జగనన్న చేయూత ద్వారా వచ్చిన సొమ్ముతో చిన్న తరహా లో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, జగనన్న పిలుపునిచ్చారని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నారు. కొయ్యూరు మండలంలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలతో రోడ్లకు శంకుస్థాపన చేశామన్నారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడారు. మండలంలో ఎన్ని ఇల్లు పట్టాలు మంజూరయ్యాయన్నారు. 120 ఇళ్లకు పట్టాల మంజూరయ్యాయన్నారు. ఆర్డబ్ల్యూఎస్‌జెతో మాట్లాడుతూ 14 ఫైనాన్స్ నిధులతో, తాగునీరు, శానిటేషన్‌కు ఉపయోగించు కోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌జెఈ ఈఈ భాస్కర్ రావు, డిఇ ఈశ్వరరావు, జెఈ వెంకటేశ్వరరావుతో పాటు తహశీల్దార్, ఎంపిడిఒ మేరీరోజ్, ఏఒ కృష్ణవేణి, ఏపిఎం రాజుబాబు, హౌసింగ్ జెఇ బాబ్జి, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ విశ్వతేజ, వైసిపి నాయకులు బడుగు రమేష్, జల్లి బాబులు, జల్లి సుధాకర్, చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హలియారాణి, నాయకులు వారా నూకరాజు, బి. అప్పారావు, సుమర్ల సూరిబాబు, చిన్నారావు, బల్ల ప్రసాద్, రమణ, వాసు, రమేష్‌తో పాటుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయండి



సచివాలయ నిర్మాణాల పనులు పరిశీలిస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం చీడిగుమ్మల-2 గ్రామ సచివాలయం భవన నిర్మాణం పనులను గురువారం ఈఒపిఆర్‌డి లాలం సీతయ్యనాయుడు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసి తమకు అప్పగించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామంలో సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.

## గిరిజనులకు భూములు పంపిణీ చేయాలి

గుణుపురం : ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూములను గిరిజనులకు పంపిణీ చేయాలని రామన్నగుడ సమితి గోగుపాడు పంచాయతీ ప్రజలు డిమాండు చేశారు. ఈ మేరకు రామన్నగుడ తహసీల్దారు జయశ్రీ మల్లిక్‌కు వినతి పత్రం అందజేశారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గోగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న భూములు 127 ఎకరాల భూమిని కేదార్‌పూర్ (ఆంధ్రా) ప్రాంతానికి చెందిన కొంతమంది ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఆ భూములు ఒడిశా రాష్ట్రంలో ఉన్నందున వారి నుంచి ఆ భూములను తీసుకుని గిరిజనులకు కేటాయించాలని కోరారు.

# నాడు - నేడు పనులను పరిశీలించిన మంత్రి



అమలాపురం : పాలగుమ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది లక్షల రూపాయలు తో జరుగుతున్న నాడు-నేడు పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి విశ్వరూప్ పరిశీలించారు. పాఠశాల లో జరుగుతున్న మరమత్తులు,కాంపౌండ్ వాల్,తదితర పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి పాలగుమ్మి లో ప్రగతిదశలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని, వెల్ నెస్ సెంటర్ ను పరిశీలించారు. ఇక్కడ 61.75 లక్షలతో నూతనంగా రైతు భరోసా కేంద్రం,వెల్ నెస్ సెంటర్,తో పాటు సచివాలయం మొదటి అంతస్తు నిర్మాణం జరుగుతుండటంతో వీటన్నిటినీ త్వరిత గతిన పూర్తి చేయాలని మండల జేఈ.రాజకుమార్‌కు మంత్రి సూచించారు.

# 25వరోజు జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ ఆందోళన




కాకినాడ : కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ ఆందోళన కొనసాగించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 18 సం॥లుగా జీజీహెచ్‌లో పారిశుద్ధ్య సేవలు నిర్వహిస్తు న్నామన్నారు. రూ.600 జీతంతో పని ప్రారంభించి అనేక ఉద్యమాల ద్వారానే కొన్ని సౌకర్యాలు, వేతనాలు పెంపుదల సాధించు కున్నామన్నారు. తాజాగా కాంట్రాక్టుతో వేతన ఒప్పందం గడువు ముగిసి సంవత్సరం దాటిందని, జీతాలు పెంచాలని గత చాలా కాలంగా వినతి పత్రాలు అందించా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16వేలు జీతం జీఓ ఇచ్చి చాలా కాలం గడిచిందన్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు అయిపోయిందని, క్రొత్త వారు ఎప్పుడు వస్తారో తెలియదని అధికారులు చెబుతున్నారన్నారు. కోవిడ్ సేవల నేపథ్యంలో రక్షణ పరికరాలు, ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.10 రోజుల్లో తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మె చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కళ్యాణ్, వాసు, రమేష్, శేషు, తలుపు లమ్మ, కృష్ణ వేణి, శారద, శ్రీనివాస్, వివిఎన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో మహిళలు శక్తివంతంగా ఎదిగే అవకాశం

## జాయింట్ కలెక్టర్ రాజకుమారి



కాకినాడ : పట్టుదల, ఆసక్తి ఉంటే పారిశ్రామిక రంగంలో పురుషులతోపాటు మహిళలు శక్తివంతంగా ఎదిగేందుకు అవకాశంఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ (డబ్ల్యూ) జి.రాజకుమారి అన్నారు.బుధవారం తాళ్ళరేవు మండలం జి.వేమవరం వద్దనున్న ఎంఎస్ఎంఈ శిక్షణా సంస్థ ప్రాంగణము నందు మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి కెనరా బ్యాంకు సౌజన్యంతో చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంస్థ జిల్లా, పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా ఏర్పాటుచేసిన రెండు రోజుల పారిశ్రామిక శిక్షణ కార్యక్రమానికి తీసిజి.రాజకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోఅందుబాటులో ఉన్న వనరులను, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టుదల, ఆసక్తితో కృషి చేస్తే మహిళలు కూడాపారిశ్రామిక రంగంలో రాణించవచ్చు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమకార్యక్రమాలు అమలు చేస్తున్నారని, వాటిపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు

ప్రభుత్వాలు అందించే సబ్సిడీల ద్వారా మంచి పరిశ్రమలను స్థాపించడమే కాకుండా మరో పది మందికి జీవనోపాధి కల్పించేదకు అవకాశం ఉంటుందన్నారు. వస్త్రాధారణ, మాటలలో సానుకూల దృక్పథం, వినయం, విధేయత, చదువు వంటి అంశాలు నేటిసమాజంలో మహిళా పారిశ్రామిక వేత్తలకు చాలా అవసరమని జేసీ తెలిపారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే ప్రతి చిన్న ఇబ్బంది మనలను మరింత శక్తివంతంగా తయారు చేస్తుందని, అందుకు అనుగుణంగానే దూరదృష్టితో అవసరమైనప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. మహిళలు నిరుత్సాహ పడకుండా, పట్టుదలతో ముందుకు సాగిపోతే అనేకమందికి స్ఫూర్తిగా ఉండటమే కాకుండా మీద్వారా పదిమంది కుటుంబాల్లో వెలుగులు నింపవచ్చు అన్నారు. ఔత్సాహిక మహిళపారిశ్రామికవేత్తలలో ఉన్న అపోహలను తొలగించి, పరిపూర్ణమైన పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనికి హాజరైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జేసి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అభివృద్ధి కొరకు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, కెనరా బ్యాంకు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని ఆయన తెలిపారు.చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ టి. శ్రీనివాసరావుమాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 25 మంది ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు ఈ రెండు రోజుల శిక్షణకార్యక్రమంలో యూనిట్ల ఎంపిక, రుణ సదుపాయం, ప్రాజెక్ట్ తయారీ, యూనిట్ స్థాపన మరియు అభివృద్ధి వంటి విషయాలపైఅవగాహన కల్పించడమే కాకుండా వచ్చే డిసెంబర్ 30 లోపు 25 యూనిట్లు ఏర్పాటు చేసి, సుమారు 600 మందికిఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తొలుత జెసి రాజకుమారి, కెనరా బ్యాంకు ఆర్ ఎం అనిల్ కుమార్, డి ఐపిసి జెడి బి. శ్రీనివాసరావు లు జ్యోతిప్రజ్వలన గావించి, చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన పరిశ్రమలస్థాపన అభివృద్ధి శిక్షణ-బోధన అంశంల పుస్తకాన్ని విడుదల చేశారు.

అనంతరం చిన్న తరహా పరిశ్రమల ద్వారా రుణాలు పొందిన పారిశ్రామిక వేత్తలకు 80 లక్షల రూపాయలచెక్కులను జె సి రాజుకుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారుపంపిణీ చేశారు. అదేవిధంగా గొల్లపాలెం గ్రామానికి చెందినమాదిరెడ్డి సూర్య భగవాన్ కలంకారి కంపెనీ ద్వారా తయారు చేసిన వస్త్రాలను మరియు అనపర్తి కి చెందిన గొలుగూరిలక్ష్మితయారుచేసిన వుడెన్ గిఫ్ట్ ఆర్టికల్స్ ను జేసి ఈ సందర్భంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ప్రతినిధులు డి పద్మ, బి కృష్ణ ప్రసాద్, ఔత్సాహికమహిళా పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జా కేసులో మరో ముగ్గురి అరెస్ట్

మధురవాడ : మహా విశాఖ జోన్ 1 మధురవాడ లోని దుర్గానగర్ లోని సర్వే నెంబర్ 249/10 లో కబ్జాకు గురైన సంగతి తెలిసిందే.1272 చదరపుగజాల స్థలం పై 249/10 %ది% గా తప్పుడు సర్వే నెంబర్ తో తప్పుడు పత్రాలు సృష్టించి,స్థలం లోకి చొరబడి ప్రహారీగోడను తొలగించి అసలుయజమానులను బెదిరించారు.అయితే ఈ కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారి జామి సత్య రవికిశోర్ తో సహా ఐదుగురు అరెస్ట్ చేసి రిమాండ్ కు కూడా పిఎం పాలెం పోలీసులు తరలించారు.అయితే తాజాగా ఈ కేసులో (1) పులవర్తి మోసెస్ బాబు (40) లేట్ కృష్ణ రావు,(2) పూసపాటి సీతారామ రాజు (46) పి వి రాజు,(3) వడ్లమని వెంకటరమణ (53) లేట్ శ్రీనివాస రావు ఈ ముగ్గురిని కూడా అరెస్ట్ చేసినట్టు పిఎం పాలెం సిఐ రవికుమార్ ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఎస్ఈబి దాడులలో భారీగా నాటుసారా స్వాధీనం

- స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు



విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటుబ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో చీపురుపల్లి, కొమరాడ, డెంకాడ, గరుగుబిల్లి, ఎస్.కోట, గరివిడి పోలీసు స్టేషన్ల పరిధిలలో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 04 ట్రాక్టర్లు, 80 నాటుసారా పాకెట్లు, 3000 కిలోల మరియు 14 బస్తాను పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకొన్నట్లుగా, బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు బుదవారంతెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహిం చినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. చీపురుపల్లి పి.ఎస్ పరిధిలో, కొత్తూరు గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ట్రాక్టర్లును ఎస్ఈబి సిబ్బంది స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, చీపురుపల్లి పోలీసులకు అప్పగించిగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. కొమరాడ పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

డెంకాడ పి.ఎస్ పరిధిలో, పాలెం రోడ్డు సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్పైపర్ టీంసిబ్బంది స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, డెంకాడ పోలీసులకు అప్పగించిగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

గరుగుబిల్లి పి.ఎస్ పరిధిలో నాటుసారా పై దాడులు నిర్వహించి, 80 నాటుసారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాపు చేపట్టినారు.

తెర్లాం పి.ఎస్ పరిధిలో, కూనాయవలస గ్రామ శివార్లలోఓ నాటుసారా తయారీపై దాడులు నిర్వహించి, బెల్లం ఊటలును మరియు సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరియు స్థానిక పోలీసులు పాల్గొన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

# రైతుకు అందే విద్యుత్తు ఎప్పటికీ ఉచితమే

## ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్




శ్రీకాకుళం : రైతులకు అందే విద్యుత్ ఎప్పటికీ ఉచితమేనని, ఇందులో ఎటువంటి సందేహాలకు తావులేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ స్పష్టం చేసారు. వై.యస్.ఆర్.ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం - లబ్ధిదారుల ఖాతాలకు నగదు బదిలీపై అవగాహన సదస్సు బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్రిష్ణదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు వై.యస్.ఆర్.ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం అమల్లో ఉండేవిధంగా విధానపరమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి మెరుగులు దిద్ది రైతు సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పారు. రైతుకు అందే విద్యుత్తు ఎప్పటికీ ఉచితమేనని, ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదని తెలిపారు. ప్రస్తుతం రైతులకు ఉన్న ఒక్క కనెక్షన్ కూడా తొలగించబోమని,అనధికారికంగా ఉండే కనెక్షన్లను రెగ్యులరైజ్ చేస్తామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు విద్యుత్ కనెక్షన్లు లేని రైతులు కూడా ఈ పథకంలో భాగస్వాములు అవుతారని, వారికి కూడా కొత్త కనెక్షన్లు ఇస్తామని స్పష్టం చేసారు. ఇందుకు అవసరమైన మీటర్లను ప్రభుత్వమే ఏర్పాటుచేస్తుందని, రైతు ఒక్క పైసా కూడా చెల్లించనవసరం లేదని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఉన్న రైతు పేరు మీద ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరచి ఆ ఖాతాలో విద్యుత్ బిల్లులకు చెల్లించవలసిన డబ్బులను జమచేస్తామని, రైతు ఖాతాల నుండి నేరుగా డిస్కంలకు జమ అయ్యేవిధంగా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ నిధుల సర్దుబాటు కారణంగా విద్యుత్ బకాయిలు ఉన్నట్లయితే రైతుల విద్యుత్ కనెక్షన్లను తొలగించకుండా ఉండేందుకు డిస్కంలకు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని చెప్పారు. స్వర్గీయ వై.యస్.రాజశేఖర రెడ్డి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడితే ఆయన తనయుడు ఒక అడుగు ముందుకేసి ఉచిత విద్యుత్ పథకానికి మెరుగులు దిద్ది సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారని కితాబిచ్చారు.ఈ సంస్కరణల వల్ల రైతుపై ఒక్కపైసా భారం పడబోదని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకానికే మరింత మెరుగుపరుస్తున్నామన్న సంగతిని రైతులు గుర్తించాలన్నారు. ఈ పథకం ఇప్పటితో ఆగదని, మరో 30%--%35 ఏళ్లపాటు ఉచిత విద్యుత్ పథకానికి ఢోకా లేకుండా భరోసా కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ను హక్కుగా అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఉచిత విద్యుత్‌పై పేటెంట్ ఒక్క వైయస్సార్‌కే దక్కుతుందని, అందుకే ఈ పథకానికి ఆయన పేరును నామకరణం చేయడం జరిగిందని అన్నారు. 2019 మార్చి 31 నాటికి ఉన్న రూ.8,655 కోట్ల ఉచిత విద్యుత్తు బకాయిలను జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. రూ.1700 కోట్లతో ప్రస్తుతం ఉన్న ఫీడర్లను అప్‌గ్రేడేషన్ చేయడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. 2020 ఖరీఫ్ లో 89 శాతం ఫీడర్లు పగటి పూడ ఫీడర్లుగా మార్చామని, రబీ నాటికి మొత్తం ఫీడర్లు పగటి పూట ఫీడర్లుగా మార్చుతామని ఆయన చెప్పారు. రైతులకు 9 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకం పట్ల ప్రతీ రైతు అవగాహన చేసుకోవాలని, ఇందుకు అవసరమైన సదస్సులను సంబంధిత అధికారులు నిర్వహిస్తారని ఉపముఖ్యమంత్రి తెలిపారు.రైతులకు సందేహాలు, అపోహలు ఉంటే 1912 నంబరుకు ఫోన్ చేసి వివరాలు పొందవచ్చని ఆయన సూచించారు. ఈ పథకానికి ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. ఈ పథకం క్రింద మీటర్లను బిగించడం జరుగుతుందని, అందుకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. 9 గంటల ఉచిత వ్యవసాయ విద్యుత్ వినియోగానికి ప్రస్తుతం ఎటువంటి పరిమితి లేదని, ఇకపై కూడా అదేవిధానం కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ జిల్లాలో ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలు ఉండాలని అధికారులకు సూచించారు.

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలలో భాగంగా ఈ పథకాన్ని డిశంబరు నెలన నుండి శ్రీకాకుళం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మీటర్ల ఏర్పాటు వలన వ్యవసాయ పంపుసెట్లకు సరఫరా అవుతున్న విద్యుత్ నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం సమస్యల పరిష్కారానికి, అవగాహనకు గ్రామ, మండల, డివిజన్, జిల్లా, కంపెనీ స్థాయిలో కమిటీలు నియమిస్తారని ఆమె చెప్పారు. గ్రామ స్థాయి కమిటి రైతుల కెవైసి, ఆధార్, సర్వే నంబరు తదితర వివరాలను నమోదు చేసుకుంటాయని తెలిపారు. ఈ పథకం క్రింద రైతులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలని ఆమె చెప్పారు. ఈ ఖాతాలు విద్యుత్ సబ్సిడీ నగదు బదిలీ పథకం కోసం వినియోగించడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం క్రింద ఐఆర్డిఏ మీటర్లు (స్మార్ట్ మీటర్లు) ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ మీటర్ల ఏర్పాటు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగం సమాచారం ఎస్.ఎం.ఎస్ రూపంలో రైతుల ఫోన్ లకు చేరుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో 25,288 ఉచిత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలియజేసారు. అందులో ఎచ్చెర్ల నియోజకవర్గంలో 9,638., టెక్కలిలో 1,170., పలాసలో 674, ఆమదాలవలసలో 2,304., పాలకొండలో 1,542., పాతపట్నంలో 944, ఇచ్ఛాపురంలో 2,183., నరసన్నపేటలో 1,935., శ్రీకాకుళంలో 2,390., రాజాం నియోజకవర్గంలో 2,508 ఉన్నాయని వివరించారు. ఈ పథకం అమలుకు ఈ నెల 10 నుండి 30వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని, అక్టోబరు 1 నుండి 31వ తేదీ వరకు రైతులకు అవగాహన కార్యక్రమాలు, నవంబరు 1 నుండి 30 వ తేదీ వరకు రైతుల నమోదు కార్యక్రమం, డిశంబరు 1 నుండి 31 వ తేదీ వరకు మీటర్లు బిగింపు., ఫిబ్రవరి 1 నుండి 15 వ తేదీ వరకు పథకం పరిశీలన చేస్తామని ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నివాస్, శాసన సభ్యులు కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, ట్రాన్సు కో పర్యవేక్షక ఇంజనీరు ఎన్.రమేష్, డివిజనల్ ఇంజనీర్లు జి.టి.ప్రసాద్, చలపతి రావు., దువ్వాడ శ్రీనివాస్, తమ్మినేని చిరంజీవి నాగ్., ఇపిడిసిఎల్ అధికారులు తదితర అధికార అనధికారులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది కామ్రేడ్ పావెల్

విశాఖపట్నం : ప్రముఖ ఆర్టిస్ట్, సిపిఎం సీనియర్ సభ్యులు పావెల్ గొప్ప మానవతావాదని వక్తలు కొనియాడారు. నమ్మిన ఆశయం కోసం తుదిశ్వాస విడిచేవరకు నిలబడిన ఆచరణవాదని అన్నారు. కిడ్నీ వ్యాధికి చికిత్సపొందుతూ కెజిహెచ్‌లో మృతి చెందిన ఆయన సంతాపసభ బుధవారం పోస్టుమార్టం ఆవరణలో జరిగింది. పార్టీ, ప్రజాసంఘాల్లో పనిచేసిన కార్యకర్తలకు పావెల్ గోడరాతలు నేర్పేవారని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అన్నారు. ఎంతోమందిని చిత్రకారులుగా తీర్చిదిద్ది అభ్యుదయభావాలవైపు ఆలోచించేలా తయారుచేశారని అన్నారు. కుటుంబ సభ్యులను పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గనేలా ప్రోత్సహించారన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలకు గోడరాతలు, బ్యానర్లురాసి పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారన్నారు. ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆదర్శవాదని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ పార్టీ చీలిక సందర్భంలో సిపిఎం వైపు నిలిచి జిల్లాలో పార్టీ పునర్మిణానికి కృషిచేసిన ఏడుగురిలో పావెల్ ఒకరని అన్నారు.

# హిందూ ధార్మిక సంస్థల పై కుట్రపూరితంగానే దాడులు

- శాంతియుతంగా ప్రయాణిస్తుంటే పోలీసులు అదుపులోకి తీసుకోవడం పద్ధతి కాదు
- అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలి
- పిచ్చివాళ్ళు చేశారని అనడం దారుణం
- సంఘటన పై సిబిఐ విచారణ జరిపించాలి
- పాయకరావుపేట వద్ద ఎమ్మెల్సీ మాధవ్ అరెస్ట్



పాయకరావుపేట : హిందు ధార్మిక సంస్థలపై జరుగుతున్న వరస దాడులలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రథం దగ్ధాన్ని ఖండిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు గారు చేస్తున్న నిరసనకు మద్దతు తెలియజేస్తూ విశాఖ నుంచి బయలు దేరిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి.వీ.ఎన్ మాధవ్ బృందాన్ని పాయకరావుపేట వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం విశాఖ నుంచి బయలుదేరిన ఈ బృందం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు పర్యటనకు మద్దతుగా అంతర్వేది బయలుదేరి వెళుతుండగా మార్గ మధ్యంలోనే విశాఖ జిల్లా సరిహద్దుల్లో ఈ బృందాన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల చర్యలను మాధవ్ తప్పు పట్టారు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో హిందూ దేవాలయాలు హిందూ ధార్మిక ప్రాంతాలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలం అయిందని మండిపడ్డారు. దేవాలయాలపై ప్రత్యక్షంగా భౌతిక దాడులు చేసి ఇ మారణహోమం చేస్తున్నవారికి అండగా ప్రభుత్వం నిలవడం చాలా దారుణం అన్నారు. గత ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో సుమారు 17 దుర్ఘటనలు హిందూ దేవాలయాల పై జరిగితే నేటికీ ఒక్క దోషం కూడా అరెస్టు చెయ్యని పరిస్థితి ఉందన్నారు ఈ క్రమంలో ఈ ప్రభుత్వం హిందూ వ్యతిరేక సంఘ సంస్థలకు విద్రోహులకు కొమ్ముకాస్తున్నారు. దేనికి పరిణామం త్వరలోనే ప్రజల నుంచి ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్సీ మాధవ్ వెంట విశాఖ నగర జిల్లా బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ అంతర్వేది సంఘటన తీవ్రమైన చర్యగా భావిస్తున్నాం. హిందూ మతాన్ని నిర్వీర్యం చేయడానికి ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం హిందూ మాత మనోభావాలను లెక్క చేయడం లేదు. బీజేపీ నాయకులను హౌస్ అరెస్టు చేయడం దారుణం. బీజేపీ శాంతియుతంగానే నిరసనలు చేపడుతోంది. బీజేపీ నాయకులను భయబ్రాంతులకు గురుచేయలని ప్రభుత్వం ఇటువంటి చర్యలకు అల్పడుతున్నారు.

రాష్ట్రం లో ఇంత దారుణమైన సంఘటనలు జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించడం లేదు. మంత్రి పిచ్చివాడి చర్య అనడం దారుణం. మంత్రులు ముఖ్యమంత్రి మెప్పు పొందటానికి ఈ విధంగా మాట్లాడుతున్నారు. అంతర్వేది సంఘటనపై సి బి ఐ విచారణ జరిపి నిందితులు పై చర్యలు తీసుకోవాలి. చలో అంతర్వేది కి పిలుపునిచ్చిన విశాఖ లోని బీజేపీ నాయకులు. అస్టుయిన వారిలో గ్రంధాలయ మాజీ చైర్మన్ తోట నగేష్, పరశురామరాజు మరియు ముఖ్య నాయకులు.




# విశాఖ ప్రాంత వనరులతో పర్యాటకాభివృద్ధి

విఎమ్ఆర్డిఎ సమావేశ మందిరంలో పర్యాటకాభివృద్ధిపై విఎమ్ఆర్డిఎ, పర్యాటకశాఖ, పురావస్తుశాఖ అధికారులతో మంత్రి అవంతి సమీక్ష



విశాఖపట్నం : విశాఖ నగర పరిసరాల్లో నెలకొని వున్న ప్రకృతి వనరులను ఉపయోగించు కుంటూ ప్రణాళికాయుతంగా పర్యాటకాభివృద్ధి చేపట్టాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. బుధవారం విఎమ్ఆర్ డిఎ సమావేశ మందిరంలో పర్యాటకాభివృద్ధిపై విఎమ్ ఆర్ డిఎ, పర్యాటకశాఖ, పురావస్తుశాఖలతో ఆయన సమీక్షించారు. ముఖ్యంగా ఆదాయ వనరులు పెంపొందించుకునే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతి ద్వారా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో పాటు ఆదాయం సమకూరుతుందన్నారు. విఎమ్ఆర్ డిఏ పరిధిలోని స్లాట్లను వేలం ద్వారా విక్రయించడం, ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో వాణిజ్య సముదాయాలను నిర్మించడం చేయాలన్నారు. విఎమ్ఆర్ డిఎ, అటవీశాఖ, పురావస్తుశాఖ, జివియంసి, పర్యాటక శాఖల సమన్వయంతో సింగిల్ విండో పద్ధతిని ప్రవేశపెట్టే దిశగా ఆలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వుడా పరిధిలో చెపడుతున్న పథకాలు, వాటి పురోగతిని, భవిష్యత్ ప్రణాలికను గూర్చి కమిషనర్ పి.కోటేశ్వరరావు వివరించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం, ఎన్ఎడి ఫ్లై వోవర్, కైలాసగిరి అభివృద్ధి పనులు, బహుళ అంతస్తుల కార్ పార్కింగ్, కైలాసగిరిపై మ్యూజియం కాంప్లెక్స్, కాపులుప్పాడలో నేచురల్ హిస్టరీ పార్క్, మ్యూజియం కమ్ రిసెర్చి సెంటర్, రామకృష్ణా బీచ్ లో అండర్ గ్రౌండ్ పాత్ వే, ఫుట్ కోర్టు మొదలైన వాటిని గూర్చి వివరించారు. డిశంబరు నెలాఖరుకు ఎన్.ఎ.డి ఫ్లై వోవర్ పూర్తవుతుందని ప్రస్తుతం ఎయిర్ పోర్టు-ఎన్.ఎస్.టిఎల్ రోడ్డు పూర్తియిందని, త్వరలోనే గోపాలపట్నం-ఎన్.ఎస్.టిఎల్ రోడ్లు పూర్తవుతుందని, తరువాత మర్రిపాలెం-గోపాలపట్నం, ఎన్.ఎస్.టి.ఎల్.- ఎయిర్ పోర్టు రోడ్లు పూర్తవుతాయని వెల్లడించారు.

పర్యాటక శాఖ ద్వారా చేపడుతున్న పథకాలను గూర్చి ప్రాంతీయ సంచాలకులు రాంప్రసాద్ వివరిస్తూ నగరంలో టూరిజం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. యారాడ, తంతడి, ముత్యాలమ్మపాలెం, రేవుపోలవరం, పూడిమడక బీచ్ లతో పాటు కొండకర్ల ఆవను పర్యాటకంగా అభివృద్ధ చేయన్నట్లు తెలిపారు. పురావస్తు శాఖ ద్వారా బావికొండ, తొట్లకొండ, పావురాల కొండల అభివృద్ధిని గూర్చి శిల్పారావం అభివృద్ధిని గూర్చి ఆయా శాఖల అధికారులు విశదీకరించారు. ఈ సమావేశంలో విఎమ్ఆర్ డిఎ అడిషనల్ కమిషనర్ మనజీర్ జిలాని, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్ నాధ్, టి.ఐ.ఓ. పూర్ణిమాదేవి, పురావస్తుశాఖ, విఎమ్ ఆర్ డిఎ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అరాచక వాదులు ప్రభుత్వం పై

# బురద జల్లుతున్నారు

- చంద్రబాబు హైదరాబాద్ లో కూర్చుని కుట్రలు
- మీటర్ల స్కీం గురించి మోడి కి లెటర్ రాయొచ్చు కదా
- కరోనా కష్టకాలంలో పూర్తి సేవలందించింది వైకాపా శ్రేణులు
- పోలీసులపై నమ్మకం లేదని పవన్ కళ్యాణ్ అనడం దారుణం
- ప్రతిపక్షాలపై మంత్రి అవంతి ఫైర్



విశాఖ సిటీ: రాష్ట్రంలో ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొంతమంది అరాచకంగా వాదులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎం ఆర్ డి ఎ సమావేశమందిరంలో మీడియాతో మాట్లాడిన అవంతి శ్రీనివాస్ రాష్ట్రంలో ఏ చిన్న విషయం జరిగినా జగన్మోహనరెడ్డి కి ఆపాదించడం దారుణమన్నారు. హిందువులు మనోభావాలు దెబ్బ తినడం పై మేము కూడా బాద పడుతున్నామని, నరసింహ స్వామి జోలికి వచ్చిన వాడు బాగుపడే ప్రసక్తే లేదు. ఇది పూర్తిగా సెక్యులర్ ప్రభుత్వమని మంత్రి అవంతి తెలియజేసారు. ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రాన్ని వదిలి పరాయి రాష్ట్రంలో ఉన్న హైదరాబాదులో కూర్చొని జూన్ యాప్ ద్వారా రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని మంత్రి తెలియజేశారు. లీటర్ల స్కీమ్ గురించి ప్రధానమంత్రి మోడీ కి చంద్రబాబు లేఖ రాయచ్చు కదా అని ప్రశ్నించారు. వైకాపా శ్రేణుల వలనే కరోనా వ్యాప్తిచెందుతుంది అన్న చంద్రబాబు కరోనా కష్టకాలంలో ఒక్కసారైనా ప్రజలను పలకరించారా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ప్రజలతో మమేకమై ప్రజల బాగోగులు చూసుకున్నా వైకాపా శ్రేణులు కి వ్యాధి సోకిందని మంత్రి తెలియజేశారు. దళితులపై దాడులు టీడీపీ హయాంలో జరిగాయని, ఇళ్ళ పట్టాలు ఆపడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం బాబుకు వెన్నతో పెట్టిన విద్యఅని మంత్రి అన్నారు. అమరావతిలో రైతులు కాపాడాలి కానీ అక్కడ ఇళ్ళ పట్టాలు ఇవ్వాలి. బషీర్బాగ్ లో కాల్పులు జరిపింది ఎవరు ఎలక్షన్ మ్యానిఫెస్టో ని అమలు ఛేస్తాం. దేశంలో నే ఉచిత విద్యుత్తు వై యస్ ఆర్ ప్రవేశ పెట్టారు. హిందువులు గురించి మాట్లాడే హక్కు లేదు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని జగన్మోహనరెడ్డి ఆదేశం,టీడీపీ హయాంలో ఎమ్మెల్యే లు, మంత్రులు ఎన్ని అరాచకాలు చేసినా ఏమి అనలేని పరిస్థితి. చంద్రబాబు అప్పులు చేయలేదా?వైసిపీ చేస్తే రాష్ట్రం దివాళా అంట. అమరావతి ఎవరిని అడిగి చంద్రబాబు పెట్టాడు. ప్రత్యేక హోదా అన్నాడు ముందు తరవాత ప్యాకేజీ అన్నాడు.మరలా మాట మార్చాడు. కర్నూల్ లో కోర్టు కావలనే వాదన ఎప్పటి నుంచో వుంది. విశాఖ ను పరిపాలన రాజదాని చేస్తే ఆదాయం తెచ్చే నగరం గా అవుతుంది. హైదరాబాద్, చెన్నై లకు పోటీ గా తయారు అవుతుంది. 23సీట్లు కి పరిమితం చేసినా బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. .

రాష్ట్ర పోలీసు లపై నమ్మకం లేదని పవన్ కళ్యాణ్ అనడం దారుణం. సిగ్గుతో తల వంచుకుని రాష్ట్ర పోలీసు కి క్షమాపణ చెప్పాలి. పెందుర్తి ఘటన లో వెంటనే స్పందించారు పోలీసులు. బీజేపీ, హిందూ మత సంస్థ లకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.

## మరో నాలుగు కులాలకు

# వైఎస్సార్ చేయూత

అమరావతి: బుడగ జంగం, వాల్మీకి, ఏనేటి కొంద్, బెంతొ ఒరియా కులాల వారికి కులధ్రువీకరణ పత్రం అవసరం లేకుండానే వైఎస్సార్ చేయూత పథకం వర్తింపు జేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నాలుగు కులాల వారు వివిధ కారణాలతో కులధ్రువీకరణ పత్రం పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కులధ్రువీకరణ పత్రం లేకపోవడం వల్ల ఆయా కులాల్లో పలువురు అర్హత ఉండి కూడా పథకం కింద లబ్ధి పొందలేకపోయారని పలువురు మంత్రులు ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.

దీంతో సీఎం కార్యాలయ ఆదేశాల మేరకు స్వయం కులధ్రువీకరణ పత్రంతోనే అర్హులకు వైఎస్సార్ చేయూత పథకాన్ని అందించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాల్లో 45-60 ఏళ్ల మధ్య ఉండే మహిళలకు నాలుగు విడతల్లో రూ.75 వేలు చెల్లించే వైఎస్సార్ చేయూత పథకాన్ని గత నెల 12న ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే.

తాజాగా ఈ పథకానికి ఈ నాలుగు కులాల వారిలో అర్హులను గుర్తించే ప్రక్రియను మొదలుపెట్టినట్టు సెర్ప్ సీఈవో రాజాబాబు తెలిపారు.

## రాష్ట్రంలో కోవిడ్ ఆసుపత్రుల నిర్వహణ లో

# అగ్రస్థానంలో విశాఖపట్నం జిల్లా



విశాఖపట్నం : రాష్ట్రంలోని కోవిడ్ ఆసుపత్రుల నిర్వహణ, కోవిడ్ నియంత్రణకు చేపట్టిన చర్యలలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ నేతృత్వంలో 19 పారామీటర్ లలో శతశాతం పాయింట్లు సాధించి మొదటి స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి..వినయ్ చంద్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ, అన్ని ఆసుపత్రుల డాక్టర్లు, అధికారులు, సిబ్బంది అందరూ నిర్విరామంగా నిబద్ధత తో కృషి చేసి జిల్లాని ప్రథమ స్థానంలో నిలిపినందుకు అభినందించారు ఐ సి యూ పడకలు, ఆక్సిజన్ పడకల నిర్వహణ, ఆసుపత్రులలో చేరిన వారిని త్వరగా కోలుకుని డిశ్చార్జి గావించడం, అదేవిధంగా ఆసుపత్రిలో చేరిన వారిలో మరణాలు ఎక్కువగా సంభవించకుండా, కూడా 100 శాతం పాయింట్లు సాధించారు. ప్రతీరోజూ ఆస్పటల్ రిపోర్టులను పంపించడం, 4 పర్యాయాలు మరుగుదొడ్లను, 2 పర్యాయాలు వార్డులను శుభ్రపరచడం, నాణ్యమైన ఆహారాన్ని సకాలంలో రోగులకు అందించడం, డాక్టర్లు నర్సులు తరచుగా సందర్శించడం, రోగులకు సేవలు అందించడం, ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆయా ఆసుపత్రుల సిబ్బంది మూడు షిఫ్టుల్లో సమర్థవంతంగా పని చేయడం, హెల్ప్ డెస్క్ నిర్వహణ, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు, బీపీ, షుగరు మొదలైన పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించడం, నోడల్ అధికారుల పనితీరు, పడకలకు తగినట్లుగా డాక్టర్లు, నర్సులు నియమించడం, కోవిడ్ పరీక్షలు నిర్వహించి బాధితులను గుర్తించడం మొదలైన 19 పారామీటర్స్ లో మొత్తం 2,500 పాయింట్లు కైవసం చేసుకుని విశాఖ ప్రథమ స్థానంలో నిలిచింది.

## డిసెంబర్ లోపు పీఎస్ఎల్వీ

# సీ49 ప్రయోగం

సూళ్లూరుపేట: కోవిడ్ -19 మహమ్మారి కారణంగా ప్రయోగాలను వాయిదా వేసుకున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో).. ఈ ఏడాది డిసెంబర్లోపు ఒక్క ప్రయోగమైనా చేయాలని భావిస్తోంది. అలాగే ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోపు మరో మూడు ప్రయోగాలు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో.. క్రమేపి లాక్డౌన్ను సడలించుకుంటూ అన్ని విభాగాల్లో భౌతిక దూరాన్ని పాటిస్తూ 50 శాతం మంది అధికారులు, సిబ్బంది ప్రస్తుతం విధులకు హాజరవుతున్నారు.



**ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో నిర్మించనున్న శిక్షణ కేంద్రం (స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్) కోసం నరసన్నపేట మండలంలోని జమ్ము జంక్షన్, తోటాడలలో స్థల పరిశీలన చేస్తున్న డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్. చిత్రంలో నరసన్నపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆరంగి మురళీధర్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, మండల అధికారులు**

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com